అమృతాంజనము
అన్ని నొప్పులకు
దివ్యామృతము

ఆంధ్రపత్రిక

కె.వి.ఆర్.గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 305 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 8-2-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

ప్రపంచంలో ధర్మపరిరక్షణే భారత విదేశాంగ విధాన లక్ష్యం



మద్రాసు గవర్నరు శ్రీ జాన్, మార్షల్ రుకోవ్ గౌరవార్థం విందు చేశారు.

త్వరలో 300 గోవా ఖైదీల విడుదల

మధులిమాయే ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 6: గోవాలో యింకా జైలుశిక్షనుభవిస్తున్న సుమారు మూడు వందలమంది గోవా ఖైదీలను త్వరలో విడుదల చేయటం జరుగుతుందని సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే చెప్పారు. పోర్చుగీసు ప్రభుత్వం వీరిని యిటీవలనే విడుదల చేసింది.

పోర్చుగీసు అధికారులు, భారతీయ సత్యాగ్రహులను విడుదల చేయటంలోని ఆంతర్యం మాత్రం తాను చెప్పలేనని పత్రికా విలేఖరులకోమాట్లాడుతూ శ్రీ లిమాయే అన్నారు.

ఈవిడుదల విషయమై వివిధ వ్యక్తులు వేరు వేరు కారణాలను పేర్కొంటున్నారనీ భారతీయులచే గోవాసమస్యను విస్మరింప జేసే ఉద్దేశ్యంతో, పోర్చుగల్ యీ సత్యాగ్రహులను విడుదలచేసి ఉండవచ్చునని తాము భావిస్తున్నామనీ, యీ సోషలిస్టు నాయకుడు తెలియజేశారు.

కొన్ని అగ్రరాజ్యాలకు కోపంవచ్చినా మార్పుఅసంభవమనిధేబర్ స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన: కాశ్మీర్ సమస్యపై ప్రభుత్వవైఖరి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 7: "భారతప్రభుత్వ విదేశాంగవిధానం ధర్మసమ్మతమైనది. ఈ విధానాన్ని సక్రమంగా అవగతం చేసుకొనవలసిఉన్నది. కొన్ని ప్రధాన సమస్యలపట్టి భారతప్రభుత్వం అవలంబించినవైఖరి అగ్రరాజ్యాలకు కోపకారణమైనది. ఆయారాజ్యాలు తమ కోపాన్ని కాశ్మీరువిషయంలో చూపుతున్నవి"అని గతరాత్రి ఇక్కడి స్టేడియమ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ చెప్పారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో శ్రీ ధేబర్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటన ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, విశాఖపట్టణం నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి డా॥ ఎమ్. వి. కృష్ణారావుగారలతో కలసి శ్రీ ధేబర్ ఈ జిల్లాలో పర్యటించి కొలది ప్రదేశాలలో బహిరంగ సభలలో ప్రసంగించి నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థితో సోషలిస్టు అభ్యర్థి శ్రీ పి. వి. జి. రాజు, స్వతంత్ర అభ్యర్థి డా. లంకసుందరం పోటీచేస్తున్నారు.

గతరాత్రి స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ ధేబర్ 100 నిమిషాల సేపు ప్రసంగించారు. కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ కృష్ణారావును బలపరచమని ఆయన ప్రజలను అభ్యర్థించారు.

కాశ్మీరు విషయంలో పండిత నెహ్రూ పొరపాటుచేశారంటూ ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంలో శ్రీ పి. వి. జి. రాజు చేసిన విమర్శను ఖండిస్తూ, శ్రీ ధేబర్ ఇంకా ఇలా చెప్పారు:

"భారతి ప్రభుత్వ విదేశాంగ విధానం ధర్మసమ్మతిమైనది. అంతే కాని ఆయా పరిస్థితులకు అనుగుణంగా అవసరాలను బట్టి రూపొందించుకున్నదికాదు. భారతి ప్రభుత్వ విదేశాంగ విధానం ఏ విధంగా చూచినా తప్పు కాదు. భారతదేశ విదేశాంగ విధానాన్ని సరిగా అర్థంచేసుకొనవలసి ఉన్నది. ప్రపంచంలో ఇప్పుడు రెండు బలమైనరాజ్యాల కూటములు ఉన్నవి. అమెరికా ఇతర దేశాలలో జరుపుకున్న సైనిక ఒడంబడికలపట్ల భారతిప్రభుత్వం అవలంబించిన వైఖరి అమెరికాకు కోపం కలిగించినది. ఈ జిప్టు మీద బ్రిటన్ దురాక్రమణ చేసినదని భారతదేశం ఖండితంగా చెప్పడం బ్రిటన్‌కు కోపకారణమైనది. హంగరీ విషయంలో భారతప్రభుత్వం వెలిబుచ్చిన అభిప్రాయాలు రష్యాకు కోపం కలిగించినవి.

"ఆ దేశాలు తమకోపం చూపడానికి ఒకమార్గం అన్వేషించినవి. కాశ్మీరు సమస్య ముందుకు రావడంతో ఆయా రాజ్యాలు తమకోపం ప్రదర్శించినవి.

"రెండు పక్షాలవారికి పోట్లాట సంభవించినప్పుడు. మరొకరు వారిని విడదీయడానికి ఆపోట్లాటలో జోక్యం చేసుకుంటే, ఆమూడవ పక్షంవారికి కూడా కొన్ని దెబ్బలు తగులవచ్చు. అయితే దానిని పట్టి మూడవ పక్షం వారు వ్యవహరించిన విధానం తప్పు అని చెప్పడానికి వీలులేదు. కాశ్మీరు విషయంలో ఇప్పుడు జరిగినది సరిగా అదే.

భారతప్రభుత్వ విదేశాంగ విధానం ఎంతమాత్రం తప్పు కాదు. ధర్మాన్ని పరిరక్షించే విధానాన్ని మనదేశం అనుస

(5 పేజీ చూడుడు)

భారతదేశంలో నిర్మాణాత్మకమైన కృషి: మార్షల్ రుకోవ్ ప్రశంస

ఈ పర్యటన తనకు ఉత్తేజం కలిగించినదని రష్యా రక్షణ మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 6: "భారతదేశంలో అంతటా పర్యటిస్తూ, ఇక్కడ జరుగుతున్న నిర్మాణాత్మకమైన కృషి చూచాను. ఇది నా మనసుకు ఉత్తేజం కలిగించిందని సోవియట్ రక్షణశాఖమంత్రి మార్షల్ రుకోవ్ నేడు ఇక్కడ విలేకరి ప్రతినిధులతో చెప్పారు.

మార్షల్ రుకోవ్ ప్రభృతులు రుష్యాలోనుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. వారి విమానం ఇక్కడికి చేరవలసిన సమయానికి అరగంట ముందుగా చేరుకున్నది.

విమానాశ్రయం వద్ద భారత నౌకాసైనిక దళం మార్షల్ రుకోవ్‌కు సైనిక వందనం సమర్పించినది. సర్కార్సు నౌకాధిపతి కాప్టన్ ఆర్. ఎస్. దేవిడ్, విశాఖపట్టణంజిల్లా కలెక్టరు శ్రీ ఎన్. జె. కామత్ ఆయనకు స్వాగతం ఇచ్చారు. తరువాత హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం మానేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎల్. గుప్తా, సైనిక సంస్థల అధిపతి సర్దార్ శార్దూల్ సింగ్ తదితర అధికారులను రుకోవ్‌కు పరిచయం చేయడం జరిగినది.

మార్షల్ రుకోవ్ విమానాశ్రయం వద్ద నుంచి సరాసరి హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రానికి వెళ్ళారు. ఆ కేంద్రంలోని అన్ని శాఖలను ఆయన చూచారు. నౌకా నిర్మాణ కేంద్రంలో 'డెస్ట్రాయర్లు' (యుద్ధ నౌకలు) నిర్మిస్తూన్నారా అని మార్షల్ రుకోవ్ ప్రశ్నించారు. ఇంతవరకు డెస్ట్రాయర్లు నిర్మించగలిగిన స్థితికి ఆ కేంద్రాన్ని అభివృద్ధిపరచడం జరుగలేదని ఆయనకు తెలియపరచడమైనది.

నౌకా నిర్మాణంలో వివిధ దశలలో జరిగేవన్నీ చూస్తూ మార్షల్ రుకోవ్ 45 నిమిషాలకు పైగా ఆ కేంద్రంలో గడిపారు.

అక్కడి నుంచి మార్షల్ రుకోవ్ నౌకాసైన్య కేంద్రానికి వెళ్ళారు.

పేదరాలికి మాస్కో పుస్తకం

మార్గమధ్యంలో రోడ్డు ప్రక్కన ఉన్న ఒక పూరిల్లువద్ద ఆగి ఆయన ఇంటిలోనికి వెళ్ళారు. ఎంతో ఆదరంతో ఆయన ఆ పూరింట్లో నివసిస్తున్న పేదరాలు సీతాయమ్మను కుశలప్రశ్న చేశారు. ఆమె జీవిత పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. రుకోవ్ ఆమెకు మాస్కో పటం ఒకటి బహూకరించారు. మార్షల్ రుకోవ్ ఆ పరిసరాలలో ఉన్న పురాతన దేవాలయాన్ని కూడా వెళ్ళి, ఆ యింట్లో కూడా సాదరంగా మాట్లాడారు.

నౌకాసైన్య కేంద్రంలోని పాలుర శిక్షణపాఠశాలలోను, వ్యాపారాను కరణ కేంద్రంలోను మార్షల్ రుకోవ్ 90 నిమిషాలకు పైగా గడిపారు.

మార్షల్ రుకోవ్ ప్రభృతులు తరువాత నౌకాసైన్య కేంద్రంలోని 'వార్ రూమ్'కు వెళ్ళారు. నౌకా సైన్యాధికారులకు సోవియట్ రక్షణశాఖమంత్రి భౌగోళిక పటాన్ని, గాజుపెట్టెలో వున్న దంతపు 'టార్పిడో', నౌకబొమ్మను, శిక్షణ పొందుతున్న బాలురకు నౌకా యుద్ధనీతికి సంబంధించిన కొన్ని పుస్తకాలను బహూకరించారు.

నౌకా సైన్య కేంద్రంలో మార్షల్ రుకోవ్ గౌరవార్థం విందు జరిగినది. ఆ తరువాత మార్షల్ రుకోవ్ ప్రభృతులు విమానంలో కలకత్తాకు వెళ్ళారు.

మార్షల్ రుకోవ్ కేప్టన్ ఆర్. ఎస్. దేవిడ్‌కు కూడా ఒక పతకం బహూకరించారు.

మార్షల్ రుకోవ్ రాక సందర్భంలో జరిగిన ఏర్పాట్లు చాల సంతృప్తికరంగా ఉన్నవి.

ప్రచ్ఛన్న యుద్ధం ముమ్మరమైన ఈ స్థితిలో సుస్థిర ప్రభుత్వం అవసరం

అధ్యక్షత ఒక్క కాంగ్రెసుకే ఉన్నదని ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటన

అలహాబాద్, ఫిబ్రవరి 6: ప్రస్తుతం ప్రపంచం అంతటా ప్రచ్ఛన్నయుద్ధం మహా ఉధృతంగా సాగుతోందనీ, ఈ పరిస్థితులలో, సుస్థిర ప్రభుత్వం ఎంతో ఆవశ్యకమనీ, ఈ సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పే శక్తి ఒక్క కాంగ్రెస్ సంస్థకే ఉన్నందువల్ల ఆ పక్షానికే ఓటుచేయమనీ ఇక్కడ ఎన్నికల సభలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని ప్రధానమంత్రి ఇలా వివరించారు. "ప్రపంచ పరిస్థితి ఎంతో ఉద్రేకంగా ఉంది. ప్రచ్ఛన్న యుద్ధం మంచి జోరుగా సాగుతోంది. ఒకరిపై ఒకరికి అసహ్యం, భయం, అనుమానం మరీ హెచ్చు అయింది. ఈ విషయాలన్నీ ఎక్కడకు దారితీస్తాయో అర్థం కావడం లేదు. ఈ పరిస్థితులదృష్ట్యా మనకు సుస్థిరప్రభుత్వం ఉండాలి. ఇలాంటి క్లిష్టసమయంలో ప్రజలు తమ చిన్న చిన్న విభేదాలను విస్మరించి, సుస్థిరప్రభుత్వి స్థాపనకు పూనుకోవాలి. ఈ సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పేశక్తి ఒక్క కాంగ్రెసు పక్షం మినహా, మరెపక్షానికీ లేదనే నా అభిప్రాయం. ఇలా అంటున్నానంటే ఆ పక్షాలన్నీ చెడ్డవని అర్థంకాదు. కాని ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు మాత్రం మనకు సుస్థిరప్రభుత్వం ఉండవలసిన అగత్యాన్ని నొక్కి చెప్పుతున్నాయి."

రాజ్యసభ సభ్యత్వానికైనా టాండన్ అంగీకరించాలి

"అలహాబాద్ జిల్లానుండి లోక్‌సభకు పోటీ చేయడానికి నన్నూ, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌నూ కాంగ్రెసు నిలిపింది. కాని అనారోగ్యకారణంగా శ్రీ టాండన్ ఇందుకు అంగీకరించలేదు. అప్పుడు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు శ్రీ టాండన్ స్థానంలో శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని నిలిపింది. రాజ్యసభ సభ్యుడుగా ఉండడానికైనా శ్రీ టాండన్ అంగీకరిస్తారనే విశ్వసిస్తున్నాను."

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డులో నేను సభ్యుడినే. కాని ముందుగానే నిర్ణయించుకొన్న కార్యక్రమాల వల్ల కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికకు ఎంతో కాలం వినియోగించ లేకపోయాను. ఉన్న స్థానాలు తక్కువై, అభ్యర్థులు ఎక్కువగా ఉండడంవల్ల, కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడం చాలా కష్టమైన వ్యవహారమే. అందరికీ అవకాశం లభ్యమవడానికి సాధ్యంకాదుగదా! దీని అర్థం అభ్యర్థులుగా నిలవకుండా ఉన్నవారంతా అభ్యర్థులుగా నిలిచిన వారికన్నా తక్కువవారనీ, వారిలో ఏవో లోపాలున్నాయనీ కాదు. ఎన్నికలలో నిలబడడానికి అవకాశం లేనివారుకృషి చేయడానికి కూడా ఎంతో విస్తృతం గఉంది. కాంగ్రెసు పోర్టు కొన్ని నిర్ణయాలు చేసింది. ఈ నిర్ణయాలను మన్నించడం కాంగ్రెసు వారి విధి."

వ్యక్తిగత దూషణ కూడదు

ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసు అభ్యర్థులళ ఓటు చేయమని విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ విపత్సమయంలో శాసనసభలలోను, లోక్‌సభలోను కాంగ్రెసుకు అత్యధిక బలం ఉండవలసిన అగత్యం ఎంతో ఉంది. దేశంలో సుస్థిర ప్రభు

(5 వ పేజీ చూడుడు)

తట్టే అరెస్టు

అఖిలభారత హిందూరాజ్య పార్టీ కార్యదర్శి

అలహాబాదు, ఫిబ్రవరి6: శ్రీ నెహ్రూ ప్రసంగించిన ఒక బహిరంగ సమావేశంలో, ప్రతికూల ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయటానికి ప్రయత్నించారనే కారణంతో, అఖిలభారత హిందూరాజ్య పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. జి. తట్టేను పోలీసులు యీ సాయంకాలం అరెస్టుచేశారు.

శాంతి భద్రతలకు మొప్పం లేకుండా చేసేందుకు గాను యీ అరెస్టు జరిగింది.

"ప్రతిపక్షాలు సహితం హర్షించే అభివృద్ధిని కాంగ్రెసుసాధించింది"

బరంపురం సభలో ధేబర్ వివరణ

బరంపురం, ఫిబ్రవరి 6: స్వాతంత్ర్యం లభించినతరువాతి 7 సంవత్సరాల పరిమిత కాలవ్యవధిలోనే కాంగ్రెసు ప్రభుత్వం దేశవ్యవసాయ, పారిశ్రామికరంగాలలో ఘనమైన అభివృద్ధిని సాధించింది. ఈ అభివృద్ధిని చూచి రష్యా, చైనాల వంటి కమ్యూనిస్టు దేశాలతో పాటు ప్రపంచ దేశాలన్నీ హర్షించటమే కాక, మన దేశంలోని ప్రతిపక్షాలన్నీ కూడా మెచ్చుకున్నాయి." అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ నిన్న సాయంత్రం ఇక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ ధేబర్ ఎన్నికల ప్రచారం కోసం జిల్లాలో పర్యటిస్తూ నిన్న ఉదయంనుంచి నేటి సాయంత్రంవరకూ 15 సమావేశాలలో ప్రసంగించారు. పెయోరాని, బడాపొగిమిడి మొదలైన ప్రదేశాలలో జరిగిన సమావేశాలు అకౌలంలో ఏర్పాటు చేసినప్పటికీ వేలాది ప్రజలు హాజరయ్యారు.

ఇక్కడ ఏర్పాటైన సభలో కాంగ్రెసు అధ్యక్షుడు ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలకు చెందిన 7 గురు వ్యక్తుల సంతకాలతో ఒక ప్రశ్నావళిని ఆయనకు పంపారు. దానిలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి కొందరు ప్రముఖులు పెట్టుబడిదారులు ధన సహాయం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. శ్రీ ధేబర్ ఈ ఆరోపణలన్నీ తెలివితక్కువతనంవల్లనూ, అజ్ఞానం వల్లనూ చేసినవని చెప్పి వాటిని ఖండించారు.

ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: "జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం తన సామర్థ్యాన్ని ఋజువుచేసుకుంది. మన దేశం ప్రతిపాదించిన పంచశీల సూత్రాలను ప్రపంచంలోని అగ్రగామిదేశాలన్నీ ఆమోదించి అమలు జరుపుతున్నాయి. కొరియాలోను, ఫ్రెంచి ఇండోచైనాలోను యుద్ధాలు జరగకుండా నివా

(5 వ పేజీ చూడుడు)

కాంగ్రెసు అభ్యర్థులు ఎవరు?

పండిత నెహ్రూ, శ్రీ ధేబర్ అని కళా సమాధానం

వరంగల్లు, ఫిబ్రవరి 5: వరంగల్లులో కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో జరిగిన బహిరంగసభలో 'కాంగ్రెసు అభ్యర్థులు ఎవరు' అన్న ప్రశ్నకు ఉదయించినది.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు కాంగ్రెసును బలపరచమని అభ్యర్థిస్తూ చాల సేపు బహిరంగసభలో ప్రసంగించారు. కాని ఆయన కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు తలపెట్టలేదు.

సభాసదులలో ఒకరు 'కాంగ్రెసు అభ్యర్థులు ఎవరో తెలుపండి' అని కోరారు.

శ్రీ కళా వెంకటరావు "కాంగ్రెసు అభ్యర్థులు పండిత నెహ్రూ, శ్రీ ధేబర్" అని చెప్పడంతో సభ్యులు హర్ష ధ్వానాలు చేశారు. (స్వ. వి.)

'కాంగ్రెసును బలపరచడం నెహ్రూ విదేశ విధానాన్ని సమర్థించడమే'

వరంగల్లు బహిరంగసభలో శ్రీ కళా వెంకటరావు ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వరంగల్లు, ఫిబ్రవరి 6: "రానున్న ఎన్నికలలో కాంగ్రెసును బలపరచడం పండితనెహ్రూ అనుసరిస్తున్న వైదేశిక విధానాన్ని సమర్థించడమే. అది ద్వితీయ సంవత్సర ప్రణాళికనుకూడా సమర్థించడం అవుతుంది" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో వరంగల్లులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ టి. ఎస్. మూర్తి సభకు అధ్యక్షత వహించారు.

"ప్రజాస్వామ్యంలో వ్యక్తికి ప్రాధాన్యం తక్కువ. పార్టీ అభ్యర్థిని బలపరచడం ఆ పార్టీ కార్యక్రమాన్ని బలపరచడం అవుతుంది. ప్రజాస్వామ్యం, దేశంలో పెంపొందించగలిగిన సంస్థ కాంగ్రెసు. సామాన్య ప్రజల జీవిత ప్రమాణాన్ని పెంపొందించడానికికూడా పంచవర్ష ప్రణాళికలద్వారా కృషి చేస్తున్నది కాంగ్రెసు. ప్రజలు కాంగ్రెసునే బలపరచాలనీ" శ్రీ వెంకటరావు చెప్పారు.

ప్రజలు తమఖర్చులు సాధ్యమైనంత వరకు తగ్గించుకుని, ప్రణాళిక సాఫల్యానికి తోడ్పడవలసిన అవశ్యకత కూడా అధికంగా ఉన్నదని శ్రీ వెంకటరావు అన్నారు.

చిల్లంచెర్ల నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎమ్. ఎన్. రాజలింగం ప్రసంగిస్తూ, ఎన్నికలలో కాంగ్రెసునుబలపరచమనిప్రజలకువిజ్ఞప్తి చేశారు. వరంగల్లుజిల్లా గీతపనివారి సత్యాగ్రహం గురించి ప్రస్తావిస్తూ, ఆ తగాయిదా త్వరలోనే పరిష్కృతం కావలదని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ కూడా సభలో ప్రసంగించారు.

నేటి సమస్యలను తీర్చే స్తోమత కాంగ్రెసుకే వుంది

లక్ష్యశుద్ధి కార్యక్రమంలేని పార్టీలను ఎన్నుకోతగదని పంత్ హితవు

బెంగుళూరు, ఫిబ్రవరి 6: కాంగ్రెస్, దేశంలో మిక్కిలి సంఘటితంగా నిర్మాణం అయిందనీ, యీ సంస్థకు గల అత్యుత్తమ నాయకత్వం మరో పక్షానికి లేనందున ప్రస్తుత సమస్యలను పరిష్కరించగల స్తోమతు ఒక్క కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదనీ దేశీయాంగ మంత్రి పండిత గోవిందవల్లభపంత్ చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి గాను, యిక్కడ ఏర్పాటైన ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పంత్ యింకా యిలాఅన్నారు. "ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు బ్రహ్మాండమైన విజయం తథ్యమని. వివిధ ప్రతిపక్షాల నాయకులే అంగీకరించారు. గత ఎన్నికల పిమ్మట కాంగ్రెస్ దేశంలో అనేక ఘనకార్యాలను సాధించింది. మనదేశంయొక్క గౌరవ ప్రతిపత్తులు యనుమడించాయి. భారతీయుల ప్రతిభా వ్యుత్పత్తులు ప్రపంచానికి అవగతం అయినాయి. ఇతరత్రా ప్రజలు చిక్కుల్లో ఉన్నప్పుడు, మన సహాయాన్ని అర్థించటం జరుగుతున్నది. ఇతరులకు కొరుకుడుపడని సమస్యలను గూడా భారతీయులు పరిష్కరించగలరనే ఆశతో ప్రపంచప్రజలు మనవైపు దృష్టి సారిస్తున్నారు.

"భారతదేశం అవలంబించిన స్వతంత్ర పంథా, యితర దేశాల్లో ఆందోళనకు కారణం అయింది. ఈ విధానం కొందరిని తికమక పరిచిందిగూడా. ప్రతిసమస్యను దాని గుణగణాలనుబట్టి నిర్ణయించాలనే అంశం భారత తటస్థవిధానానికి ప్రాతిపదికగా ఉంటూ ఉన్నది. భౌలతత్త్వేయంతో పాటు, ప్రపంచశాంతినిలక్షిస్తున్నయీవిధానమే యికముందు గూడా కొనసాగుతుంది.

"స్వాతంత్ర్యం సంపాదించిన పిమ్మట దేశంలో తటస్థించిన వివిధ సంఘటనలను కాంగ్రెస్ ఒక్కటే పైన వేసుకొని యీదులాడింది. ఈ బాధ్యతను స్వీకరించే శక్తిసామర్థ్యాలు మరే పక్షానికీగూడా లేకపోయాయి."

తరువాత నీరు, ప్రజాసోషలిస్టుపార్టి, కమ్యూనిస్టుపార్టీలాంటి రాజకీయ పక్షాలు, దేన్నికల పొత్తును ఏర్పాటు చేసుకున్నందుకు విమర్శిస్తూ యీ ఒప్పందాలు క్రమవిరుద్ధమైనవని చెప్పారు. ఈ ప్రతిపక్షాలకు కాంగ్రెస్‌ను ఓడించటం మినహా మరే లాంటి లక్ష్యంగానీ నిర్దిష్టమైన ఒక ప్రణాళికగానీ లేదని శ్రీ పంత్ అన్నారు.

ప్రణాళిక విజయానికి కేంద్రీకరించి కృషి చేయాలనీ, మనము కొనసాగిస్తున్న బ్రహ్మాండమైన పునర్నిర్మాణ కార్యక్రమం ద్వారా తరతరాలకు, శాంతి, సౌఖ్యాలు లభ్యం అవుతాయనీ వీరు తెలియజేశారు.

ఆరంభంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ దేశీయాంగమంత్రి, కాంగ్రెస్ నిర్దేశించిన విధానాలకే అంటిపెట్టుకొని ఉన్నట్లు కాంగ్రెస్ కర్తకర్తలు ప్రపంచానికి చాటి చెప్పాలని దేశీయాంగ మంత్రి కోరారు.

ప్రతిపక్షాలకు విదేశ ధన సహాయం

తానేమీ చెప్పనేలేదని ఇందిరా గాంధి ప్రకటన

అలహాబాద్, ఫిబ్రవరి 6: ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు పక్షాలకు విదేశాలనుండి ధన సహాయం వస్తోందని తానెప్పుడూ అనలేదనీ, విదేశాంగ విధానాన్ని వివరిస్తూ, మనం ఏదో ఒకవర్గంలో చేరాలని ఈ పక్షాలు అంటూన్నారనీ మాత్రమే అన్నానని శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు. మన విధానాలలో విదేశస్థుల ఆధిక్యాసక్తివల్ల కలిగే ప్రమాదాలను వివరిస్తూ, వారి అభిప్రాయాల వ్యాప్తికి ధన సహాయంచేసే విషయం మాత్రం ప్రస్తావించానే గాని, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపక్షాలు విదేశాల నుండి ధనసహాయం పొందుతున్నాయని చెప్పలేదన్నారు. ఈ సహాయం గురించి ప్రజాసోషలిస్టు నాయకుల ప్రకటనలు చూస్తేనేగాని తన కావిషయం తెలియలేదనీ, అందువల్ల ఈ వివరణ చేయడంలో ఆలస్యం జరిగిందనీ ఆమె తెలిపారు.

ఎన్నికల ప్రచార ప్రకటనలను ఉన్నది ఉన్నట్లుగా మాత్రమే ప్రచురించవలసిందనీ, లేకపోతే అనేక అపోహలకు అవకాశం ఉందనీ శ్రీ నెహ్రూ [illegible] విషయాన్ని ఇందుకు ఉదాహరణగా శ్రీమతి ఇందిరాగాంధి [illegible] పేర్కొన్నారు.

షార్ట్ హాండ్-కీ-తో-సహ

హిందీ రు. 3/- తెలుగు రెండవ ముద్రణ 40 స్పీడ్‌ల అభ్యాసములు చేర్చి నది. రు. 3/-

పిడుగు శివరామయ్య, టీచరు, ఆదోని.

బెంగాల్ కెమికల్‌వారి

గోల్డెన్ అమ్లా

తల నూనె

దాని నాణ్యత, సువాసన సాటిలేనిది. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

నేటినుండి వాడడం మొదలు పెట్టండి. పెద్ద సీసా లన్నిటి లోను దొరకును.

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్.

మద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. ఆర్. ఎల్. గొండర్ & కంపెనీ. 59, బందరువీధి, మద్రాసు.

ఇంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. సత్యనారాయణ ఫార్మసి, విజయనగరం & కుమ్మరివీధి, విజయవాడ-1



ఖమ్మంజిల్లాలో పోలీసు స్టేషన్లు

అదనంగా పెట్టినవాటిని ఎత్తివేసే ఆలోచన

ఖమ్మంపట్టు, ఫిబ్రవరి 4: ఖమ్మం జిల్లాలో 'పోలీసుచర్య' అనంతరం అదనంగా నెలకొల్పిన పోలీసు స్టేషన్లను ఎత్తివేయాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ చర్య ఎన్నికలు ముగిసిన తరువాత జరుగవచ్చు.

ఖమ్మంజిల్లాలో నేరాలసంఖ్య చాలవరకు తగ్గిపోయిన కారణంచేతనే ఆ పోలీసుస్టేషన్లు అవసరం లేదనే అభిప్రాయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తున్నది. పోలీసు చర్యకు పూర్వం జిల్లాలో ఉండినన్ని పోలీసు స్టేషన్లను మాత్రమే ఎన్నికల తరువాత ఉంచడం జరుగవచ్చు. ఎనిమిది పోలీసు స్టేషన్లు ఎత్తివేయడం జరుగవచ్చు అని కూడా తెలుస్తున్నది. (స్వ. వి.)

స్మాల్‌కాజస్ కోర్టు, మద్రాసు

ఎస్. సి. ఎస్. నెం. 8110/1956

వాది. ఎస్. వి. కుమారస్వామి, రిసీవర్ రత్నమ్ & కో.

ప్రతివాదులు: కాయా జనరల్‌స్టోర్సు, విరఘట్టం.

సామానులు విక్రయించిన బాపతు రు. 129-14-0, పడ్డీ రాబట్టుకొనుటకై దాఖలైన పైదావా 18-2-1957 ఉ: 11 గం॥లకు మూడవజడ్జీ ఎదుట విచారణకై వాయిదాపడినది.

ఎస్. వి. కుమారస్వామి, అడ్వొకేటు-రిసీవర్ వాది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విద్యుచ్ఛక్తి శాఖ

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లాలో గరివిడి 132 కె. వి. సబ్‌స్టేషన్ వద్ద కంట్రోల్ హౌస్ నిర్మించుట మరియు కంప్రెసర్ హౌస్, బేరి పైరుకు రిజర్వర్ డిపార్టుమెంటల్ కంట్రాక్టర్ల వద్దనుంచి ఈ దిగువ సంతకదారునిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది 1-3-57 మ. 3 గం॥లు. ఆ రోజు నసే అనగా 1-3-57 వ తేదీన మ. 3 గం॥లకు టెండర్లు తెరువబడును. టెండరు పెట్టు యొక్క కాపీలు, ఈ దిగువ సంతక దారునుండియు (ఆంధ్రప్రదేశ్), సోమాజిగూడ, బల్లాయి విష్ణు ఎదురున, కైరాతాబాద్, హైద్రాబాద్ - 4 లో నున్న చీఫ్ యింజనీర్ ఫర్ ఎలక్ట్రిసిటీవారి ఆఫీసునుండి ప్రతి పెట్టు 1 కి సెల్సుటాక్సుతో సహా రూ 20-5-0 ఏ ప్రభుత్వ ఖజానాలోగాని, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని ఈదిగువ అకౌంట్ హెడ్ "P. W. D. III otherRemittances-Andhra Electricity - Receipts - Superintending Engineer, Construction,circle, Waltair R. S. -Miscellaneous" క్రింద చెల్లించి 11-2-57 నుండి పొందవచ్చును. ఏ పరిస్థితులలోను డబ్బు వాపసు చేయబడదు.

రూ 3,000 బయానా మొత్తం క్రింద (రూ మూడువేలు మాత్రం) చెల్లించి, చలానాను టెండరుకు జతపరచవలెను. సదరుసొమ్మును ఏ స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బ్రాంచీలలోగాని, లేక ఏ ప్రభుత్వఖజానాలోగాని, "Electrical Remittances - E. M. D. - Construction Circle-Waltair R. S." అను అకౌంట్ హెడ్ క్రింద జమ కట్టవలెను.

డిపార్టుమెంటు ఫారములోను, నిర్వయింపబడిన తేదీ ముందును రానటువంటి టెండర్లు నిరాకరింపబడును. ఏకారణమును వివరింపకయే ఏ టెరుండన్నుగాని, లేక అన్ని టెండర్లు గాని నిరాకరించు అధికారమును సూపరింటెండింగు ఇంజనీరు రిజర్వు చేసుకొనియున్నారు.

బి. గజపతిరావు

సూపరింటెండింగు ఇంజనీరు.

కన్‌స్ట్రక్షన్, విశాఖపట్నం-4.

తంతి: "CONSENGER"

అతిమూత్ర వ్యాధి

నెమ్మదించును

మూత్రంలో చక్కెర పోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత వుపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆనన్నమౌతుంటారు. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చెక్కెరతోగాని, లేక చక్కెర లేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ధారమ్ అనేక సంవత్సరములు పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్నివాడితే రెండవలేక మూడవరోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది. మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది. దీనికి పత్యంలేదు, ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్లలు బుడ్డి ఖరీదు రు. 6-12-0 అ.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.)

P. O. Box No. 587, Calcutta

ఎథియోపియాలో సైనిక శిక్షణాలయం

భారత ప్రభుత్వ సాంకేతిక సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఎథియోపియాలో సైనిక శిక్షణాలయం నెలకొల్పడానికి భారత ప్రభుత్వం సాంకేతిక సహాయం చేస్తున్నది. ఈ సందర్భంలో అయిదుగురు ఉన్నత సైన్యాధికారులు త్వరలో ఎథియోపియాకు వెళ్ళనున్నారు.

వారు ఎథియోపియాలో నెలకొల్పనున్న సైనిక శిక్షణాలయంలో ఉపాధ్యాయులుగానూ, శిక్షకులుగానూ వ్యవహరిస్తారు. వారు ఎథియోపియా సైన్యాధికారులకు శిక్షణ గరపి, సకాలంలో వారు ఆ సైనిక శిక్షణాలయంలో తమ స్థానాలలో శిక్షకులుగా వ్యవహరించడానికి తోడ్పడుతారు.

భారత సైన్యాధికారులు ఆసియా దేశాలకు సాయుధబలాల శిక్షకులుగా వ్యవహరించడం ఇదే మొదటి పర్యాయం. భారతసైన్యాధికారులు నేపాల్ సైనికుల శిక్షణలో తోడ్పడ్డారు.

ఎథియోపియాలో నెలకొల్పనున్న సైనిక శిక్షణాలయానికి ఎథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ పేరిట 'హెయిలీ సెలాసీ మిలిటరి అకాడెమీ' అని పేరు పెట్టారు.

సోవియట్ రష్యా రక్షణ ఖర్చు

నిరుటికన్నా నూటికి రెండువంతుల తగ్గింపు

మాస్కో, ఫిబ్రవరి 5: ఈ సంవత్సరం రక్షణ ఖర్చులను సోవియట్ యూనియన్ నిరుటికన్నా నూటికి రెండు వంతులను తగ్గించింది. సుప్రీం సోవియట్ సంయుక్త సమావేశంలో 1957 బడ్జట్‌ను ప్రతిపాదిస్తూ, సోవియట్ ఆర్థికమంత్రి ఆర్సేనీ జెరెట్ తెలిపారు.

ఈ సంవత్సర రక్షణ ఖర్చు సుమారు 9700 కోట్ల రూబెల్స్ (సుమారు 864 కోట్ల పౌనులు) ఇదీ మొత్తం బడ్జట్‌లో నూటికి 16 వంతులు క్రిందటి సంవత్సరం రక్షణకు మొత్తం బడ్జట్‌లో 18 వంతులు కేటాయించారు. గత ఏడాది ఈ ఖర్చుల నిమిత్తం 10200 కోట్ల రూబెల్స్ (915 కోట్ల పౌనులు) కేటాయించారు గాని సుమారు 9800 కోట్ల రూబెల్స్ (878 కోట్ల పౌనులు) మాత్రమే ఖర్చు అయిందని ఆయన అన్నారు.

1957 లో రష్యా మొత్తం ఆదాయం 61,480 కోట్ల రూబెల్స్ (5490 కోట్ల పౌనులు) గాను, ఖర్చు 60,380 కోట్ల రూబెల్స్ (5390 కోట్ల పౌనులు) గాను అంచనా వేశారు. ఇందువల్ల 1100 కోట్ల రూబెల్స్ (100 కోట్ల పౌనులు) మిగులు ఉంటుంది.

క్రిందటి ఏడాది కన్నా మొత్తం జాతీయ వ్యయం నూటికి మూడువంతుల వరకూ పెరిగినా నిరుటి మిగులులో సగం మాత్రమే ఈసంవత్సరం మిగులు ఉంది. జాతీయార్థికాభివృద్ధికి గత సంవత్సరంకన్నా నూటికి 7½ వంతులు అధికంగా కేటాయించారు. పరిశ్రమలకు 20140 కోట్లు, వ్యవసాయానికి 6160 కోట్లు, సాంఘిక సంస్కృతి శాఖలకు 18820 కోట్లు రూబెల్స్ కేటాయించారు.

ఈ క్రొత్త బడ్జట్‌లో పన్నుల కంతగా ప్రాధాన్యం లేదనీ, ఈ ఆదాయంలో నూటికి 85 వంతులు ఇదివరకే ప్రజాయాజమాన్య సంస్థలనుండి వచ్చిందని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రత్యేక పన్నుల ద్వారా ఈ బడ్జెట్‌లో వచ్చే ఆదాయం నూటికి 8½ వంతులు మాత్రమే. ఈ సంవత్సరం అనేకమంది కార్మికులు ఆదాయ పన్ను చెల్లించనక్కరలేదు. కొన్ని సంస్థలలో కొద్ది లాభమూ, మరికొన్ని సంస్థలలో నష్టమూ వచ్చిందని ఆయన అన్నారు. ఉత్పత్తి హెచ్చించి ఉత్పత్తి ధర తగ్గించే నిమిత్తం ఈ సంవత్సరం 6500 కోట్ల రూబెల్స్‌ను యంత్ర పరికరాలకు ఖర్చు పెడుతున్నారు.

సుప్రీం సోవియట్ (పార్లమెంటు) ఉభయసభల సంయుక్త సమావేశానికి సోవియట్ అధ్యక్షుడు వొరొషిలోవ్, ప్రధానమంత్రి బుల్గానిన్, ప్రథమ ఉపప్రధాని మికోయాన్, విదేశాంగమంత్రి షెపిలోవ్ మొదలైన సోవియట్ అగ్రనాయకులంతా సమావేశం అయ్యారు. రెండువారాల క్రితంనుంచీ అనారోగ్యంగా ఉన్న షెపిలోవ్ ఈ రోజే బయటకు వచ్చారు.

1957 బడ్జటు, సుప్రీంకోర్టు ఎన్నిక జాతీయమండలి ఆర్థిక సంఘం ఏర్పాటు మొదలైన వివిధ అంశాలు పార్లమెంటు కార్యక్రమంలో ఉన్నాయి.

ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికలను గురించి ఈ సంఘ అధ్యక్షుడు యం. జి. పెర్వుఖిన్ తెలిపేశారు.

తూర్పున బ్రిటిష్ సైన్యాల స్థానే ఆస్ట్రేలియన్లు

కౌన్సెర్రా, ఫిబ్రవరి 5: ఆగ్నేయాసియా సేనిరతుల కార్యక్రమాలను సమీకరించుకోడానికిల్వ్రలలో బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, చర్చలు ప్రారంభిస్తాయనీ, వీని ఫలితంగా త్వరలో ఈ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యాల స్థానాలను ఆస్ట్రేలియా- న్యూజీలాండ్‌లు స్వీకరించవచ్చునని తెలుస్తోంది.

క్రీడా రంగం:

'పోలీసులమీద దేశం ఘనత ఆధారపడి ఉన్నది'

ఆటల పోటీల సందర్భంలో ప్రధాని నెహ్రూ సందేశం

మద్రాసు, ఫిబ్రవరి 7: మద్రాసులో నేటి అపరాహ్నం ప్రారంభమైన అఖిల భారత పోలీసు వ్యాయామక్రీడలు ఆటల పోటీల సందర్భంలో భారతి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ ఈ క్రింది సందేశం పంపారు:

"అఖిలభారత పోలీసు వ్యాయామ క్రీడలు ఆటలపోటీల సందర్భంలో నేను మరొకసారి నా శుభాకాంక్షలు అందచేస్తున్నాను. క్రిందటి పర్యాయం నేను పంపిన సందేశం కొంచెం దీర్ఘంగానే ఉన్నది. ఈ సందేశంమాత్రం క్లుప్తంగా ఉంటుంది. పోలీసులు నిర్వర్తించవలసిన విధులు అత్యంత ప్రధానమైనవి. విధి నిర్వహణంలో వారు ప్రదర్శించవలసిన విచక్షణ మరీ ప్రధానమైనది. సాధారణంగా పోలీసుబలంలో ఉన్నవారిని పట్టి అదేశం ఎట్టిదో నిర్ణయించవచ్చు. పోలీసుబలం సుశిక్షితమైనదా? క్రమశిక్షణ కలిగిఉన్నదా? ఆ బలంలోనివారు నిజాయతీ కలిగిన వారేనా? పోలీసుబలం ప్రజల సద్భావం పొందగలిగినదా? అవసరం వచ్చినప్పుడు పోలీసులు తమ విధులను నిష్పక్షపాతోను, సుదృఢమైన నిశ్చయంతోను నిర్వర్తించ గలుగుతున్నారా? మొత్తంమీద మనదేశంలోని పోలీసుబలగం తమ విధులను చక్కగానే నిర్వర్తిస్తున్నారని, సమర్థులు అనేనా అభిప్రాయం. అంతమాత్రంచేత మన పోలీసుబలం అన్నివిధాలా సంతృప్తికరంగానే ఉన్నదని భావించకూడదు. చేయవలసినది చాలా ఉన్నది. ఇంకా చాల అభివృద్ధి పొందవలసిఉన్నది.

మద్రాసులో జరుగుతున్న "అఖిల భారత పోలీసు క్రీడోత్సవాల సందర్భంలో నా శుభాకాంక్షలు అందచేస్తున్నాను."

అ. భా. పోలీసు ఫుట్ బాల్ టూర్నమెంటులో ఆంధ్ర గెలుపు

మద్రాసు, ఫిబ్రవరి 7: గత సాయంకాలం జింఖానా ఆటస్థలంలో జరిగిన అఖిల భారత పోలీసు ఫుట్ బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో ఆంధ్రజట్టు బక్కగోలుచేసి ఉత్తర ప్రదేశ్‌ను ఓడించారు.

ఆంధ్ర జట్టు బక్కగోలు మాత్రమే చేయగలిగినా వారు అన్ని విధాల ఎదిరి పక్షం కన్న సమర్థులని నిన్నటి ఆటలో నిరూపించారు. భారత ఫుట్ బాల్ జట్టు ఆటగాళ్లు చాలమంది ఆంధ్రజట్టులో ఉన్నారు. అయినా ఉత్తర ప్రదేశ్ జట్టు విశేషమైన పట్టుదలతో ఆడారు.

ద్వితీయ అర్థభాగంలో ఆటప్రారంభమైన కొలది నిముషాలకు రైట్ అవుట్ మోయిన్ బంతిని గోలు ముందుకు పంపారు. జుల్‌ఫికర్ దానిని అందుకుని, 'పెనాల్టీ' ప్రదేశంలోనుంచి తన్నారు. అది 'క్రాస్‌బార్'కు తగిలి గోలులో ప్రవేశించినది.

ఆంధ్రజట్టు: అహ్మదుల్లా, కమర్, ఆజయ్. బి సుజ్ ఖాన్, కలీమ్, పాట్రిక్, మహమ్మద్ యూసఫ్, జుల్‌ఫికర్, లాయిక్, సాలే మోయిన్

ఉత్తరప్రదేశ్: ఎస్. ఛటర్జీ, బకర్ హుస్సేన్, ఎస్. పి. ఎస్. సెగి, సి. జె. థాపా, బి. ఎస్. ఆచార్య, ఇజాయతుల్లా, రితుపత్ సింగ్, జె. బి. థాపా కైలాసనాథ్, జంగ్ బహదూర్, కన్వర్ సింగ్.

రిఫరీ పి. టి. కన్నియప్పన్.

అంతర విశ్వవిద్యాలయ హాకీటూర్నమెంటు

మద్రాసు, ఫిబ్రవరి 7: లయోలా ఆటస్థలంలో అఖిలభారత అంతర విశ్వవిద్యాలయ హాకీ టూర్నమెంటులో నిన్న సాయంకాలం మద్రాసుకు, ఆగ్రాకు జరిగిన ఆట 'డ్రా' అయినది. ఆట అదనంగా మరి 20 నిమిషాలు సాగినా ఇరుపక్షాలవారు గోలుచేయలేక పోయారు.

జట్కాబండ్ల పోటీ

రాయదుర్గం, ఫిబ్రవరి 8: నిన్న ఉదయం ఎరడాకరరోడ్డు ఆరవమైలు వద్ద నుంచి రాయదుర్గం వరకు జట్కాబండ్ల పందెం జరిగినది. లక్ష్మీ బజారులోని బక్షీ గుర్రంబండి కోటలోని ఇమాంసాహబ్ బండిని ఓడించి పందెం గెలచినది. బక్షీ బండికి 200 గజాల వెనుక ఇమాంసాహబ్ బండి ఉన్నది.

పెద్దఎత్తున జరిగిన ఈ పందెం చూడడానికి బళ్ళారి, హోసపేట, రాయదుర్గం పరిసర ప్రాంతాల నుంచి 7,000 మందికి పైగా వచ్చారు. (స్వ. వి.)

కొత్తపేటతాలూకా ఉపాధ్యాయసంఘం

కొత్తపేట, ఫిబ్రవరి 5: కొత్తపేట తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం జనవరి 27 వ కొత్తపేటలో జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ కొంపెల వీరన్న చౌదరి అధ్యక్షతన సమావేశమైనది. కార్యనిర్వాహక వర్గానికి ఈ క్రింద సూచించినవారు ఎన్నికైనారు. అధ్యక్షులు కె. రాజారావు—అధ్యక్షుడు, వై. గోపాలకృష్ణమూర్తి—ఉపాధ్యక్షుడు. వి. వి. సుబ్రహ్మణ్యం—కార్యదర్శి. ఎమ్. భుజంగరావు—సహాయకార్యదర్శి.

బొంబాయిలో పల్లీ ఎగిరే సాసరు?

బొంబాయి, ఫిబ్రవరి 5: బొంబాయిలో నిన్నరాత్రి దాదర్ వద్ద సముద్ర తీరంనిండుగా తొర్పుకు ప్రయాణిస్తున్న కొండ్రుగుడ్డుఆకారంలో ఉన్న నీలి వస్తువేదో ప్రకాశవంతమైనది. అకాశంలో ప్రయాణిస్తుండగా చూసినట్లు ఇద్దరు విద్యార్థులు పోలీసుశాఖకు, వారు వాతావరణ పరిశీలనశాఖకు తెలియచేశారు. ఈ వస్తువునకు ఎర్రగా వెలిగే తోక ఉంటిట.

ఆకాశవాణి

శనివారం ఫిబ్రవరి 9

హైదరాబాద్

(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత 7 తెలుగు వా. 7-15 బి. ఆర్. ధనం-శ్యామశాస్త్రి కృతులు 7-45 కన్నడ వా. 8. ఆంగ్ల వా, 8-15 హిందీ వా. 6-30 భవానీసింగ్ బృందం-భజన్ 8-45 సుగం సంగీత్.

మ॥ 12-30 ఫిల్మిగానే (రి) 12-50 మరాటీ వా. 1 (రి) 1-50 తెలుగు వా.

సా॥ 5-30 డి. సుశీల గీతావళి 5-40 స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటక సంగీతపాఠం 6 జి. నరసింగరావు 6-30 గ్రామసీమ 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ గీతావళి డి. సుశీల 7-30 ఉర్దూ ప్రసంగం 7-45 భజన్ 7-55 ఈవారపుపాట 8 ప్రణాళిక కార్యక్రమంలో సమస్యలు రావాలా, ప్రయాణాల ఇబ్బందులు (ఆంగ్లప్రసంగం) 8-15 లయవిన్యాసం 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 టి. రామానుజయ్యంగార్ (రి) 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం (ఢిల్లీ) 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తరంజని శివసంకీర్తనలు 7 తెలుగు వా. 7-15 బొమ్మరిల్లు 8 ఆంగ్ల వా.

మ॥ 1 వనితావాణి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా.

సా॥ 5-30 ఎం గోపాలాచారి 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 కథానిక 7-30 చరిత్ర చోదక శక్తులు-మతము (ప్రసంగం) 7-45 ఫిలింగీతాలు (రి) 8 ఎం గోపాలాచారి 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ) 9 ఆంగ్ల వా. 9-45 ఆంధ్రలో అభివృద్ధి ప్రణాళికలు - (ఆంగ్ల ప్రసంగం) 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం-మల్లి ఖార్జున్ మన్సూర్ (ఢిల్లీ, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1, 31.28 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా 7-30 ఎస్. నటరాజన్

మ॥ 1 వనితావాణి 1-30 (రి) 1-40 హిందీ వా 1-50 (రి) 2 తమిళ వా 2-10 బి వలె 2-15 ఎస్. సావిత్రి 2-45 సుగం సంగీత్.

సా॥ 5 పిల్లలకు (ఆం) 5 30 డి. కిట్టప్ప-గోటువాద్యం 6-05 ప్రాంతీయ వా. 6-15 వి. సుశీల దీక్షితర్ కృతులు 6-45 కె. బి. చెల్లప్ప 7-15 తమిళ వా 7-30 తిరుచిలవలె 7-45 తమిళ హరికథ 9-15 ముస్తాఫ్ అలీఖాన్ సితార్ 9-45 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 7-0 తెలుగు వా. 7-15 బొమ్మరిల్లు 8-0 ఆంగ్ల వార్తలు.

మ॥ 1-0 గీతమాలిక 1-30 ఆంగ్ల వా. 1-40 (రి) 1-50 తెలుగు వా. 2-0 పిల్లలకు (రి).

సా॥ 5-0 (ఎ) వలె 5-30 స్థానిక ప్రకటనలు 6-0 ఆంగ్ల వా. 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమం 7-0 తెలుగు వా. 7-15 కథానిక 7-30 ప్రసంగం 7-45 సుగం సంగీత్ 8-0 తమిళ వాణిక 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ) 8-40 జంత్ర సమ్మేళనం 9-0 ఆంగ్ల వా. 9-15 ఆంధ్రరాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ఆంగ్ల ప్రసంగం) 9-30 అ. భా. సంగీత కార్యక్రమం (ఢిల్లీ) 11-0 ప్రసార సమాప్తి.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 7:

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా	రు. 69-12-0
పెట్లాబంగారం తులం	రు. 109-4-0
మూస బంగారు	రు. 106-0-0
పీమవెండి తులం 100 కి రెడి	186-8-0
చిల్లర ధర	రు. 1-14-6

వేరుశనగ

(551 పౌ॥ 1-కి ఎక్సుకోస్టా గిడ్డంగులు మెషిన్ సేల్సుటాక్సుతో సహా, డిసెంబరు	రు. 155-162
వేరుశెనగనూనె ఎక్సుమిల్లర్ బిలో 8% 500 పౌ.) రెడిచిల్లరధర	821
టెంకాయనూనె (87½ పౌనులు సేల్సుటాక్సు అదనం, అంబుమార్కు	రు. 80-12-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	81-8-9
రాజా	రు. 80-12-9

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ.)	రు. 375-0-0
సేలం 'లోటస్ స్పష్టిక్' బ్రాండు 87½ పౌ.	29-0-9

పంచదార

పామర్లకోట (2 అండరు)	91-6-0-91-15-0

న్యూయార్క్ దూది

మార్చి వాయిదా ధరలు

న్యూయార్క్, ఫిబ్రవరి 6: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	35.19
నేటి ముగింపు ధర	35.24

అ. భా. బాడ్మింటన్ టూర్నమెంటు

మార్చి మూడవ వారంలో గుడివాడలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుడివాడ, ఫిబ్రవరి 7: వాలుగవ అఖిల భారత బాల్ బాడ్మింటన్ టూర్నమెంటు మార్చి నెల మూడవ వారంలో స్థానిక బాడ్మింటన్ క్లబ్ యాజమాన్యం క్రింద గుడివాడలో ప్రారంభిం అవుతుందని కార్యదర్శి శ్రీ అడుసుమిల్లి రామమోహనరావు ప్రకటించారు. టూర్నమెంటులో పాల్గొనగోరువారు మార్చి 9 వ తేదీలోగా తమకు దరఖాస్తులు పంపాలని కూడా ఆయన తెలియపరచుతున్నారు.

ప్రకటన

బాపట్ల మునిసిపాలిటీలో ఈ దిగువ నుదహరించిన పనిని జేయుటకుగాను 15-2-57 వ తేదీ ఉదయము 11గం. లు నుండి సాయంత్రము 4 గం. లు వరకు మునిసిపల్ ఆఫీసునందు శ్రీ కమీషనరు వారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరుఫారములు మునిసిపల్ ఆఫీసునందు రూ 4/లు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసుకు వ్రాసికొని, ఆఫీసు పని చేయు కాలమందు స్వయముగా వచ్చి గాని తెలుసుకొనవచ్చును.

మునిసిపల్ హైస్కూలుకు అవతలవు బిల్డింగు కట్టుట ఎస్టిమేటు మొత్తము రూ. 66000/- చెల్లించవలసిన డిపాజిటు. రూ. 3300/-.

(సం) యన్. రామశాస్త్రులు జాయింటు కమీషనరు.

మునిసిపల్ ఆఫీసు బాపట్ల 5-2-57.



దక్షిణ యిండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు: మహమ్మద్ ఇబ్రహీమ్ అండ్ కో; (ప్రైవేట్) లిమిటెడ్. మద్రాసు, హైద్రాబాద్, కోయంబటూరు

Kirloskar

కిర్‌లోస్కర్ విద్యుత్ పంపింగు సెట్టు



కిర్‌లోస్కర్ వంపుడు పేక సుందంతటా వ్యవసాయదారులు మరికర్మకార్యాలయములు దీనితో అధిక ప్రాముఖ్యతను చెందినవి. కారణము, అవి చాలా ద్రవముగా అధిక కాలము ఉపయోగమునకు వచ్చును.

కిర్‌లోస్కర్ బ్రదర్స్ లి. 'కిర్‌లోస్కర్' వారి, దక్షిణ సతారా జిల్లా.



మీ ముఖ వర్చస్సును పోషించండి.

మీ ముఖవర్చస్సును రక్షించి పోషించుటలో వివమూని మరియు తులసియొక్క గుణవిశేషాలను ఆయుర్వేదజ్ఞుడు కనియాడు చున్నది. ఎంతో నైపుణ్యంగా వేపనూనె మరియు ఇతర ప్రధాన తైలాలను మిశ్రమం చేసి, తయారు చేయబడ్డ తులసీ టాయిలెట్ సోపు మీ ముఖవర్చస్సుకు ఆరోగ్యాన్ని అందాన్ని ప్రసాదిస్తుంది.

తులసి

టాయిలెట్ సోపు

పరిశుభ్రత, ఆరోగ్య ప్రదమైనది

తయారు చేయువారు:

తులసి హెర్బల్ లాబొరేటరీస్,

కలకత్తా - 1.

ఆంధ్ర ప్రదేశ్ కు పంపకదారు: హంసా కార్పొరేషన్, విజయవాడ - 2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు నిర్ణీత ఫారములలో సూపరింటెండింగు యింజనీరు, హైవేసు, 1 సర్కిల్ వారిచే కాకినాడలో నున్నవారి ఆఫీసువద్ద 1957 మార్చి 14 వ తేదీ మంగళవారంరోజున మ. 3-15 గం॥ లకు (వి.ఎస్.టి. సీలువేసిన టెండర్లు అందుకొనబడి, అదేరోజున మ. 3-30 గం॥ లకు టెండర్లు తెరువబడును.

టెండరు పెట్టదలచినవారు సూపరింటెండింగ్ యింజనీరు, హైవేస్ కాకినాడవారికి వ్రాసి (ప్రతిపనికి, ప్రతిసెట్టు 1 కి చూపబడిన రేట్లను "iii other remittances to the credit of divisional Engineer, Highways Kakinada" వారి పద్దుకు జమకట్టి సదరు చలానను జతపరచి పంపినచో టెండ్రులతో కూడిన టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లు డ్రాయింగులు మొదలైనవి 11-2-57 నుండి 11-3-57 వరకు పొందవచ్చును. ఏ పరిస్థితులలోనైనా దానికి చెల్లించినడబ్బు వాపసు చేయబడదు.

క్రమ సం.	పని పేరు.	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	బయానాసొమ్ము డిపాజిట్టు	కాంట్రాక్టు కాలము
(1)	కాకినాడ పురపాలక పరిహద్దులలో కత్తిపూడి నర్సాపూరు రేవు రోడ్డునకు 21/7 మైలులో లోఉప్పు కాల్వకు బ్రిడ్జి నిర్మాణమునకు.	రు 25-12-6

'యుద్ధప్రమాదంఉన్న ప్రస్తుతంలో నెహ్రూ నాయకత్వమే శరణ్యం'

కడప బహిరంగసభలో సంజీవరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కడప, ఫిబ్రవరి 4: "కాశ్మీరుసమస్య తిరిగి ముందుకు వచ్చినది. భిన్నతా మండలిలో కొన్ని పాశ్చాత్యదేశాలు కాశ్మీరుపై పాకిస్తాన్ చేసిన దురాక్రమణను అన్యాయం గాబలపరచుతున్నవి. పాకిస్తాన్ మూలంగా యుద్ధం వచ్చే ప్రమాదం ఉన్నది. భారతదేశచరిత్రలో ఈ క్లిష్ట సమయంలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం అవశ్యం. కనుక రానున్న ఎన్నికలలో కాంగ్రెసును బలపరచి ఆయన్ద్వారా పండిత నెహ్రూను బలపరచమని దేశంలో ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నాను" అని నిన్న సాయంకాలం ఇక్కడి బస్ స్టాండ్ వద్ద కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు. దాదాపు రదివేలమంది ప్రజలు ఈసభకు హాజరైనారు.

ముఖ్యమంత్రి నిన్న మధ్యాహ్నం ప్రొద్దుటూరునుంచి ఇక్కడికివచ్చారు. వారికి ప్రయాణికుల బంగళావద్ద కడప జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ అహ్మద్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వ్యాసరాయణ, స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహంతుల్లా, కడప నియోజకవర్గంనుంచి లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వి. రామిరెడ్డి, అధికారులు, అనధికారులు స్వాగతంఇచ్చారు.

ప్రజలు విభేదాలు విస్మరించి, కాంగ్రెసుకు అనుకూలంగా ఓటు చేయాలని జాతీయనాయకుడు పండిత నెహ్రూను బలపరచాలని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

వ్యక్తులకొరకు ఓట్లు ఇవ్వమని ప్రజలను అర్థించడానికి తాను కడప రాలేని ముఖ్యమంత్రి సూచించారు. కాంగ్రెసు తిరిగి అధికారంలోనికి రావడానికి, ఓట్లు ఇవ్వమని ఆయన విజ్ఞప్తి చేశారు. "పొరుగుదేశమైన పాకిస్తాన్ ప్రదేశాలమండలిలోను, ఐక్యరాజ్య సమితిలోను పలుకుబడి కలిగిన పాశ్చాత్య దేశాల తోడ్పాటులో, ప్రపంచ దేశాలలో ఆత్యున్నతమైన స్థానం అలంకరించి ఉన్న పండిత నెహ్రూను ఆ స్థానం నుంచి కూలద్రోయ ప్రయత్నిస్తున్నది. ప్రపంచశాంతి రక్షణకు నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తూ ఆ స్థానం క్రమించారు పండిత నెహ్రూ. పాకిస్తాన్ ఉద్యమం ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉన్నది. ఈ సమయంలో కాంగ్రెసుకు ఇచ్చే ప్రతిఓటు పండిత నెహ్రూ నాయకత్వం క్రింద ఉన్న పార్టీకి ఓటు. ఈ ఓట్లు అన్నీ పండిత నెహ్రూను బలపరచి, తద్వారా అయన లక్ష్యమైన ప్రపంచశాంతి రక్షణకు తోడ్పడుదురని" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఈ సమయంలో రాష్ట్రశాసనసభకు జరుగుతున్న ఎన్నికలు గురించి తాను ఏమీ పట్టించుకొనవలసిన లేదని ముఖ్యమంత్రి సూచించారు. పార్లమెంటు ఎన్నికలు అట్టిదికాదు. భారతదేశ ప్రతిష్ఠ దేశరక్షణ, ప్రపంచశాంతి రక్షణ వాటిమీద ఆధారపడి ఉన్నవి. అన్నిటికన్న ముఖ్యంగా దేశం నిరాఘాటంగా పురోగమించి అభివృద్ధి చెందడం వాటిమీద ఆధారపడి ఉన్నది. ఈ కారణాల దృష్ట్యా కేంద్రంలో ప్రస్తుత సమయంలో కాంగ్రెసు అగ్రనాయకులే అధికారంలో ఉండాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెసులో యువకులకు, ఉత్సాహపరులకు ప్రవేశం కల్పించి, సంస్థను ఇతోధికంగా బలపరచడం కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారి లక్ష్యం. ఆ విధానాన్ని అనుసరించే శ్రీ వి. రామిరెడ్డిని కడపలో అభ్యర్థిగా నియమించడం జరిగినదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. శ్రీ రామిరెడ్డి సమర్థంగా తన బాధ్యతలు నిర్వర్తించగలరని కూడా ఆయన చెప్పారు.

శ్రీ రామిరెడ్డికూడా సభలో ప్రసంగిస్తూ, ఎన్నికలలో కాంగ్రెసును బలపరచమని అభ్యర్థించారు. మద్రాసు ప్రభుత్వ మాజీ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ ఎన్. రంగారెడ్డి బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. మల్లికార్జునరెడ్డి ముఖ్యమంత్రి గౌరవార్థం విందుచేశారు.

కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి

బహిరంగసభకు ముందు ఇక్కడి ప్రయాణికుల బంగాళాలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగించారు. నియోజకవర్గం చాలావిస్తీర్ణం కలది కావడంచేత గ్రామ, ఫీర్కా, తాలూకా స్థాయిలలో కాంగ్రెసు కార్యకర్తల ఎన్నికప్రచార కార్యక్రమం సమన్వయ పరచుకొనవలసిన ఆవశ్యకత ఉన్నదని ముఖ్యమంత్రి సూచించారు.

కార్యకర్తలు ఎదిరిపక్షాలబలం సరిగా తెలుసుకోవాలని నిర్లక్ష్యం చూపరాదని ఆయన సలహాఇచ్చారు. క్రిందటి ఎన్నికలలో కమ్యూనిస్టులు ఓటమి చెందినంతమాత్రాన ఇప్పుడు గట్టిగా కృషిచేయవలసిన అవసరంలేదని భావించడం పొరపాటు అనికూడా ఆయన హెచ్చరించారు. ఈ జిల్లాలోని కాంగ్రెసు కార్యకర్తలు తమ బలంమీద మాత్రమే ఆధారపడి కృషిచేయాలనీ ఇతరజిల్లాల వారి సహాయం కొరకు ఆశించరాదని ముఖ్యమంత్రి చెప్పారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామిరెడ్డి కూడా సమావేశంలో ప్రసంగిస్తూ, కార్యకర్తల తోడ్పాటు అర్థించారు.

ముఖ్యమంత్రి నేటఉదయం ఇక్కడినుండి రాయచోటి మీదుగా చిత్తూరుకు బయలుదేరారు.

హైదరాబాదులో ఫిబ్రవరి 6 న ఆంధ్రప్రదేశ్ ఫలపుష్ప ప్రదర్శనానికి శ్రీమతి కుసుంత్రి వేది ప్రారంభోత్సవం జరిపారు. ప్రదర్శనంలో వివిధ రకాల ఫలపుష్పాలను పరిశీలిస్తున్న గవర్నరు శ్రీ సి. ఎమ్. త్రివేది, శ్రీమతి కుసుంత్రి వేది ప్రభృతులు.

మెదక్ జిల్లా సంగారెడ్డిగ్రామంలో ఫిబ్రవరి 2 వ తేదిని మోడల్ చర్మకర్మాగారభవనానికి శంకుస్థాపనచేస్తూన్న గవర్నరు శ్రీ సి. ఎమ్. త్రివేది.

అనంతశయనం దేశసేవ

ముఖ్యమంత్రి ప్రశంస

లోక్ సభకు ఎన్నుకోండని ఓటర్లకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 7: తిరుపతి పురపాలక సంఘం నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి స్వాగతపత్రం సమర్పించి సన్మానించినది. ముఖ్యమంత్రి పురపాలక సంఘ భవనంలో లోక్ సభాధ్యక్షుడు శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగారి చిత్రపటం ఆవిష్కరిస్తూ, శ్రీ అనంతశయనం అయ్యంగారు దేశానికి చేసిన సేవను కొనియాడారు.

శ్రీ సంజీవరెడ్డి గతరాత్రి తిరుమల చేరుకున్నారు. నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. శ్రీ అనంతశయనం అయ్యంగారు, పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. బలరామిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, తదితరులతో కలసి ముఖ్యమంత్రి పురపాలక సంఘ కార్యాలయం దర్శించారు. పురపాలక సంఘ సభ్యుడు శ్రీ పి. వెంకటరత్నం శ్రీ అయ్యంగారి చిత్రపటం బహూకరించారు. చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

తరువాత శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సభలో స్థానిక పురపాలక సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. వీరస్వామి నాయుడు ముఖ్యమంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. శ్రీ ఆర్. నాదమునిరెడ్డి అధ్యక్షత వహించారు.

తిరుపతి పట్టణంలో నీటి సరఫరా ప్రణాళిక అమలు పరచడానికి రహదారులకు, తదితర అభివృద్ధి ప్రణాళికలకు ఆర్థిక సహాయం చేయమని పురపాలక సంఘం ముఖ్యమంత్రిని అభ్యర్థించినది.

స్వాగత పత్రానికి సమాధానంఇస్తూ తాను ఇదివరలో చాల పర్యాయాలు తిరుపతికి వచ్చానని, ఒకే వ్యక్తికి చాల పర్యాయాలు స్వాగతపత్రాలు సమర్పించవలసిన అవసరం లేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. పురపాలక సంఘం వారి కోరికలను తత్సంబంధమైన శాఖల మంత్రులతో కలిసి పరిశీలించి చేయగలిగిన సహాయం చేయగలనని కూడా ఆయన చెప్పారు.

ఎన్నికల ప్రచార సభ

తరువాత అదే వేదికనుంచి పట్టణ కాంగ్రెసు సంఘ యాజమాన్యం క్రింద ఏర్పాటు అయిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

ఈనెల 1 నుంచి రాయలసీమలో వివిధ జిల్లాలలో పర్యటిస్తూన్నాను. వివిధ రాజకీయ పక్షాలవారి ఎన్నికల ప్రచార కార్యక్రమం పెద్ద ఎత్తున సాగుతున్నదని ఆయన చెప్పారు. చిత్తూరు నియోజక వర్గంనుంచి లోక్ సభకు పోటీచేయడానికి అభ్యర్థిని నియమించిన రాజకీయపక్షం కాంగ్రెసు ఒక్కటే. కాంగ్రెసుఅభ్యర్థిగా లోక్ సభాధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగారు పోటీ చేస్తున్నారు. ముగురు స్వతంత్ర అభ్యర్థులు ఆయనతో పోటీ చేస్తున్నారు. "స్వతంత్రులకు రాజకీయ పక్షంలేదు. ఈ ముగ్గురు ఒండొరులతో కూడా పోటీ చేస్తున్నారు. వారికి ఒక కార్యక్రమం లేదు. ఎన్నిక అయినా ఏమైనా చేయడానికి వారికి బలంలేదు," అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారి కృషిని ప్రశంసిస్తూ, ముఖ్యమంత్రి ఆయన 1934 లో కేంద్రశాసన సభకు ఎన్నిక అయ్యారని, 20 సంవత్సరాల అనుభవం గడించిన తరువాత లోక్ సభ అధ్యక్ష పదవి అలంకరిస్తున్నారని చెప్పారు. కేంద్రంలో ఆంధ్రమంత్రులు కాని, డెప్యూటి మంత్రులు కాని లేరు. శ్రీ అయ్యంగార్ అయినా ఢిల్లీలో ఉంటూ ఆంధ్రులకు సహాయంచేస్తూ ఉండడం ముఖ్యమని ముఖ్య మంత్రి చెప్పారు. శ్రీ అయ్యంగారు కాంగ్రెస్‌లోను, కేంద్రశాసనసభలోను చాల సేవ చేసినవారు. వారు ఢిల్లీలో అదే స్థానంలో ఉండడం తిరుపతివారికే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోని అందరికి గర్వకారణం. నియోజక వర్గంలోనివారు అందరు శ్రీ అయ్యంగారిని బలపరచాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారు ముఖ్య మంత్రి ప్రశంసావాక్యాలకు కృతజ్ఞత తెలియపరచుతూ, శ్రీ సంజీవరెడ్డివంటి యువకుడు దేశంలో మూడవ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉండడం చాల సంతోషకరమైన విషయమని చెప్పారు. ఎన్నికలలో తమను బలపరచమని ఆయన ప్రజలను అభ్యర్థించారు.

సి. వి. కె. రావు, గణపతిరావులఅరెస్టు

ఎన్నికల కమీషనరుకు గవర్నరుకు విజ్ఞప్తి

కాకినాడ, ఫిబ్రవరి 5: కాకినాడ నియోజకవర్గంనుంచి లోక్ సభకు కమ్యూనిస్టు యూనిటి కేంద్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న శ్రీ సి. వి. కే. రావు, శ్రీ ఎన్. గణపతిరావుల అరెస్టు పౌర స్వాతంత్ర్యానికి విరుద్ధమని అధిక్షేపిస్తూ శ్రీ రావు ఎన్నిక ప్రతినిధి శ్రీ పోశ్నాడ సుబ్బారావు ఈరోజున ఎన్నికల కమీషనరుకు, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల శాఖ ప్రధాన అధికారికి, రాష్ట్ర గవర్నరుకు, ముఖ్యమంత్రికి తంతివార్తలు పంపారు.

ఎన్నికల సందర్భంలో ఊరేగింపులో పాల్గొన్న శ్రీ రావు, శ్రీ గణపతిరావులను అరెస్టుచేసిన తిరువాత, వారు ఎట్టి చరతులు విధించకుండా తమను విడుదల చేయాలని కోరుతూ, నిరాహారదీక్ష ప్రారంభించారనివారి ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తున్నదని తెలియపరచుతూ, వారిని నిరుపాధికంగా విడుదల చేసి, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేటట్లు చూడమనికూడా శ్రీ సుబ్బారావు కోరారు.

(ఇటీవల కాకినాడలో విద్యార్థుల ప్రదర్శనాలు, అల్లర్ల పరిణామంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డ కారణంచేత 144 వ సెక్షన్ అమలు పరచడం జరిగినది. అ సెక్షన్ అమలులో ఉండగా పూరేగింపులో పాల్గొన్నందుకు పైవారిని అరెస్టుచేయడమైనది.) (స్వ. వి.)

ప్రజాపార్టీ ఎన్నికల సంఘం

హైదరాబాదు, ఫిబ్రవరి 6: తెలంగాణాలో ఎన్నికలు నిర్వహించే నిమిత్తం, ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డి, యీ దిగువ వారితో ఒక ఎన్నికల సంఘాన్ని నియమించారు. శ్రీయుతులు జి.నరసింగరావు (అధ్యక్షులు, హైదరాబాదు), ఎం. రాఘవేంద్రరావు (కార్యదర్శి, వికారాబాదు), శేషగిరిరావు (మహబూబ్ నగర్), కె. సిద్దప్ప (పాబాద్) ఎ. చిన్నప్ప (మహబూబ్ నగర్), ఫక్రుద్దీన్ (అమీరాబాద్-నిర్మల్), బి. నరసింహులు (నిజామాబాద్), వి. థామస్, బి. వెంకట్రామయ్య (ఇల్లెందు), షేక్ అహమ్మద్ (పరిగి).

అభివృద్ధికొరకు రచనావళి

సమాజ సంక్షేమం

మన రాష్ట్ర నిర్మాణ కార్యక్రమాల అభివృద్ధిలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభిస్తూండగానే, దానితోబాటు సమాజ సంక్షేమాభివృద్ధి కార్యాలు సయితం ఇంకా విస్తరింపబడుతాయి. సమాజ సేవా కార్యకలాపాల లాభాలు అందరికీ చెందుతాయి. పారిశ్రామిక వర్గంలో శ్రామికులు, ఉద్యోగాలనుండి నివృత్తి పొందినవారు, ఇంకా యితర నిమ్న వర్గాలవారియొక్క విద్యా వైద్యకీయ సౌలభ్యాలకొరకు, పురోభివృద్ధికొరకు దాదాపు దానం ప్రత్యేకింపబడ్డది. సమస్త ప్రజానీకానికి సమానావకాశాలు కల్పింపబడవలె నను రాష్ట్రప్రయత్నముయొక్క అంగమే ఇది.

డాక్టర్లు, నర్సులు, ఆరోగ్య సహాయకోద్యోగులయొక్క సంఖ్య క్రమంగా 18%, 41%, 75% వంతుకు పెంచబడుతుంది. అస్పత్రులలో మొత్తం 12,600 పడకలు ఏర్పరుపబడుతాయి. ఆరోగ్య సౌకర్యాలతోబాటు విద్యా, కుటుంబ పరిమితి, గర్భిణీ శిశు సంరక్షణానుకూల్యాలు సయితం అభివృద్ధిపరచపడుతాయి.

వీనికి తోడుగా 6—11 సంవత్సరాల వర్గానికి చెందిన పిల్లలలో 63% మందికి, 11—14 సంవత్సరాల వర్గంవారిలో 23% పిల్లలకూ ఉచిత విద్యా సౌకర్యాలు, నిర్బంధ విద్యా శిక్షణ సౌకర్యాలు కల్పింపబడుతాయి దీనికి తగినంతగా పాఠశాలల సంఖ్య సయితం పెంచబడి, ప్రాథమిక శిక్షణ వర్గంలో 77 లక్షలు, మధ్యమ వర్గంలో 13 లక్షలమంది పిల్లల చదువునకు అవకాశాలు ఏర్పరుపబడుతాయి.

ద్వితీయ ప్రణాళికకొరకు అంచనా వేయబడ్డ మొత్తంలో, 945 కోట్ల రూపాయలు (23%) సమాజ సేవా కార్యాలకొరకు ప్రత్యేకింపబడియున్నది.

ద్వితీయ

పంచవర్ష ప్రణాళిక

రాష్ట్ర పురోభివృద్ధి కొరకు



అతనికీ సిమెంటుకూ గల సంబంధం యేమిటి?

సిమెంటు అతని ఇంటిని కడుతుంది. అతను నడిచే పేవ్‌మెంటులో, అతను విజ్ఞానం సంపాదించే స్కూలులో. అతనికి అవసరమయ్యే ఆసుపత్రిలో, స్విమ్మింగుపూలులో, బృంద దృశ్యదాన్ని కండబట్టి పెంచుకొనే క్రీడాస్థలంలో వుంది. ఆనకట్టలో, విద్యుత్‌గృహంలో, కర్మాగారాలలో, ధాన్యప్రగాదులలో సిమెంటు వుంది

సిమెంటు—ఇంకా మరి కొంతసిమెంటు.అతని భవిష్యత్తుకు ఇది ముఖ్యం. 1948, 1955ల మధ్య తనఉత్పత్తిని రెట్టింపుచేసిన ది అసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్, తిరిగి వచ్చే ఐదుసంవత్సరాలలో ఉత్పత్తిని మళ్లీ రెట్టింపు చేయబోతోంది. రెండో పంచవర్షప్రణాళిక విజయమూ, భారతీయయువకుల భవిష్యత్తూ, ఈరెండూ, స్వేచ్ఛావ్యాపారం మీదే ఆధారపడి వున్నాయి.

ది ఎసిసి రేపటి అతని భారతదేశాన్ని నిర్మించడంలో సాయపడుతోంది.

ప్రకటించినవారు:

ది అసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్

ACC-56-44A TEL.

ఎప్పుడైనా ఎక్కడైనా

ఏ సందర్భములోనైనా

ఖటావ్

వాయిల్స్‌లో

మీరు అందంగా కనబడుదురు

ఖటావ్ మిల్స్ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ, లిమిటెడ్,
మిల్సు: లైకుల్లా, బొంబాయి ఆఫీసు: లక్ష్మీ బిల్డింగ్,
బలార్డ్ ఎస్టేట్, బొంబాయి.

SISTA'S KMS-179

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ శు॥ అష్టమి 1957 సం॥ ఫిబ్రవరి 8 శుక్రవారం శు॥ అష్టమి 16-50 శ్రవణి 6-43 వర్జ్యం 18-48 ల 20-25 కు.

శు॥ నవమి ఫిబ్రవరి 9 శనివారం శు॥ నవమి 16-6 కృత్తిక 6-54 రోహిణి రా 6-20 వర్జ్యం 22-31 ల 24-5 కు.

ఆంధ్రపత్రిక

ఒకరుకే యవి యొసరించిన
నరవర యప్రియము కన మనంబున కగు దా
పొరులకు నవిసేయుకునికి
పరాయణము పరమధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ శు॥ అష్టమి
శుక్రవారం

అల్జీరియా సమస్య

గోవా విషయంలో పోర్చుగల్ ఏవిధానాన్ని అనుసరిస్తున్నదో, మొన్న మొన్నటి వరకూ మలయా విషయంలో బ్రిటన్ ఏవిధానాన్ని అనుసరిస్తూ వచ్చినదో, అల్జీరియా విషయంలో ఫ్రాన్సు అదే విధానాన్ని అనుసరిస్తూ వున్నది ఇప్పటికీ. మొరాకో, ట్యునీషియాలకు స్వపరిపాలనాధికారాన్నివ్వడానికి, ఆ దేశాల స్వాతంత్ర్యాన్ని అంగీకరించడానికి ఫ్రాన్సుకు అభ్యంతరం లేకపోయింది. పశ్చిమాసియాలో ప్రథమ సంగ్రామానంతరం సంక్రమించిన అధికారాలను వదులుకొనడానికి కూడా ఫ్రాన్సుకు ఆక్షేపణ లేకపోయింది. బర్మా, సింహళ, భారతదేశాల నుంచి నిర్నిబంధంగా, ఐచ్ఛికంగా వైదొలగిన బ్రిటన్ సైప్రస్‌నుంచి వైదొలగడానికి సమ్మతించనట్లే ఫ్రాన్సు అల్జీరియా నుంచి వైదొలగడానికి సమ్మతించడంలేదు. అల్జీరియా, సైప్రస్‌లలో పరిస్థితులు ఇంచుమించు ఒకేవిధంగా వున్నవి. విదేశీ అధికారాన్ని, ఆధిపత్యాన్ని అంతమొందించాలనే నిశ్చయంతో ప్రజలు పోరాటం సాగిస్తూ వున్నారు. అల్జీరియాలో శీఘ్రంగా శాంతి ఏర్పడకపోతే ఉత్తరఆఫ్రికా ప్రాంతానికి అంతటికీ రక్షణ లేకుండా పోతుందని మొరాకో ప్రతినిధి సమితి రాజకీయ సంఘంలో హెచ్చరించారు. సమితికి అల్జీరియా వ్యవహారంలో జోక్యం కల్గించుకొనే అధికారం లేదని, అల్జీరియా కేవలం ఫ్రాన్సు ఆంతరంగిక వ్యవహారమని విదేశాంగ మంత్రి వాదిస్తూ వున్నారు. బ్రిటన్, అమెరికాలు ఫ్రాన్సు వాదనను బలపరుస్తున్నారు.

అల్జీరియాలో పరిస్థితులు ఏమాత్రం తృప్తికరంగా లేవని, ఫ్రాన్సు ప్రతినిధి, ఫ్రాన్సు వాదనను సమర్థిస్తున్న బ్రిటన్, అమెరికా ప్రతినిధులు అంగీకరింపక తప్పదు. ఫ్రాన్సు సైనికులకు, అల్జీరియా జాతీయవాదులకు నిత్యమూ సంఘర్షణలు జరుగుతూనేవున్నవి. సైనిక దళాల సంఖ్యను ఎంత పెంచినా జాతీయవాదులు సాగిస్తున్న గెరిల్లా యుద్ధాన్ని ఫ్రాన్సు నిలుపలేక పోయినది. యుద్ధం క్రమంగా తీవ్రమౌతున్నది. యుద్ధరంగం విస్తృతమయ్యే ప్రమాదంకూడా ఎక్కువవుతున్నది. అల్జీరియాకు ఫ్రాన్సు ప్రతిపాదించిన రాజ్యాంగ సంస్కరణలు అన్నింటిని అల్జీరియన్లు తిరస్కరించారు. అంతాంటి మినహాయింపులు లేక స్వపరిపాలనాధికారం, సంపూర్ణ స్వాతంత్ర్యం తప్ప యే ఇతర రాజ్యాంగ విధానాన్ని అల్జీరియన్లు అంగీకరించే స్థితిలో లేరు. బ్రిటిష్ కామన్వెల్తు వలెనే ఫ్రెంచి కామన్వెల్తును నెలకొల్పడానికి ఫ్రాన్సు విదేశాంగ మంత్రి ప్రయత్నిస్తున్నారు. ఫ్రాన్సు ప్రస్తుత సామ్రాజ్య విధానాలు పూర్తిగా మార్పు చెందితేగాని ఫ్రెంచి కామన్వెల్తు స్థాపనకు జరిగే ప్రయత్నాలు ఫలించవు. అల్జీరియా ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని సైనిక బలంతో అణచివేయడానికి ప్రయత్నిస్తూ, ట్యునీషియా, మొరాకో ప్రజల అభిమానాన్ని, ఈ యుద్ధ చర్యలు కారణంగా కోల్పోతూ, ఫ్రెంచి కామన్వెల్తును విదేశాంగ మంత్రి ఎలా స్థాపించగలరో తెలియదు.

అల్జీరియా ఫ్రాన్సు స్వంత వ్యవహారంకాదు. అల్జీరియాలో ఏమి జరుగుతున్నదీ, తెలుసుకోవలసిన బాధ్యత, ఆ బాధ్యతను నిర్వర్తించడానికి కావలసిన అధికారం ఐక్యరాజ్య సమితికి వున్నది. సమితి నిర్ణయాన్ని పాటింపవలసిన బాధ్యత ఫ్రాన్సుకూ వున్నది. అల్జీరియా సమస్యను చర్చించే సమితి సమావేశాలను బహిష్కరించి అంతమాత్రాన ఫ్రాన్సుకు సమితి తీర్మానాలను పాటింప వలసిన బాధ్యత తొలగిపోదు. బ్రిటన్, అమెరికాలు ఫ్రాన్సు విధానాన్ని సమర్థించడానికి బదులు, అల్జీరియా ప్రజల అభిమతాన్ని గుర్తించి స్వపరిపాలనాధికారాన్నివ్వమని సలహా ఇచ్చి వుండిన సమితి జోక్యం చేసుకోవలసిన అవసరం లేకుండానే సమస్య పరిష్కారమై వుండేది.

సమితి నైతికశక్తి స్థిరపర్చాలి

పాక్ ప్రధాని నీతిబోధ

ఢాకా, ఫిబ్రవరి 6 : సమితిని ఏ రాజ్యమూ ధిక్కరించలేని విధంగా అసంస్థైనిక శక్తిని వృద్ధిపరిచే బాధ్యత అగ్రరాజ్యాలూ చిన్న రాజ్యాలూ అన్నిటిపైనా ఉందని, పాకిస్తాన్ ప్రధాని శ్రీ సురావర్దీ, ఢాకా విశ్వవిద్యాలయ విశేష వ్యవహారశాఖ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

బలప్రయోగంవల్ల కాని, మోసంవల్లకాని అన్యభూభాగాలను ఆక్రమించుకునే పద్ధతిని ఈఅధునిక ప్రపంచంలో సాగనివ్వ కూడదన్నారు. రాజ్యాలు నైతిక దృక్పథాన్ని అలపరచుకుంటున్నాయి. కాని అది చాలదు. చిన్న రాజ్యాలకోసం కృషిచేసే ఏకైకసంస్థ ఐక్యరాజ్య సమితి నైతికశక్తిని వృద్ధిపరచడం అవసరం అని శ్రీ సురావర్దీ అన్నారు.

బలప్రయోగానికీ మోసంచేసే ఇతర దేశాలను ఆక్రమించుకొని అణచివేసి, అందుకు ఇంత డబ్బు ఖర్చుపెట్టాం, అది చేశాం అంటూ ఇంక ఆక్రమించినది తమకేభుక్తం అనే దేశాల్ని ఏదైనా సరే గర్హనీయం అని శ్రీ సురావర్దీ అన్నారు.

[కాని ఇక్కడ భారతదేశం పేరు చెప్పలేదు.]

కాశ్మీరు విషయంలో బ్రిటన్ సహాయపడింది

కాశ్మీరు విషయంలో పాకిస్తాన్‌కు బ్రిటన్ చాలా సహాయం చేసిందని శ్రీ సురావర్దీ కృతజ్ఞత ప్రకటించారు. అమెరికా మద్దతు లభించడానికి బ్రిటన్ సహాయమే కారణం అన్నారు. ఇతర రాజ్యాల మద్దతుకికూడా బ్రిటనే కారణం అన్నారు. ఇంతే కాదు, రష్యా కాశ్మీరు తీర్మానంపై తటస్థంగా ఉండడానికి కూడా బ్రిటన్ ఇచ్చిన మద్దతే కారణం అన్నారు.

రష్యా కొన్ని అనుబంధాలు ఉన్నప్పటికీ, తటస్థంగా ఉండాలని భావించడంగమనించవలసిన విషయం అన్నారు.

మంత్రుల పర్యటన

ఖమ్మం మెట్టు, ఫిబ్రవరి 6: కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 15 వ తేదీన ఒక్కరోజు మాత్రమే ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఫిబ్రవరి 14 నుంచి 22 వ తేదీవరకు, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 19, 20 తేదీలలో ఖమ్మంజిల్లాలో పర్యటిస్తారు. స్వ. వి.

కాశ్మీర్ పై భారత వైఖరి

వాగ్దానాలకు భిన్నం కాదని మీనన్ వివరణ

న్యూయార్కు, ఫిబ్రవరి 6: కాశ్మీర్ సమస్యపై భారతప్రభుత్వవాదం, పూర్వం సమితి కాశ్మీరు సంఘం సమక్షంలో సమ్మతించిన అంశాలకు సంఘములో చేసుకున్న ఒప్పందాలకు ఎంతమాత్రం భిన్నంగాలేదని, సమితి భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ ఇక్కడ పత్రికా సమావేశంలో వివరించారు.

ఇదిరుజువు చెయ్యడానికి శ్రీమీనన్ సమితి కాశ్మీరు సంఘ తీర్మానాలను గుర్తుకు తెచ్చారు.

1948 ఆగస్టు 18 న సమితి కాశ్మీరు సంఘం చేసిన తీర్మానాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఆ తీర్మానంలో మూడు భాగాలున్నాయి. మొదటిభాగం యుద్ధ విరామానికి సంబంధించినది. ఇది సక్రమంగా అమలు జరిగింది.

రెండోది యుద్ధ విరామసంధికి సంబంధించినది. ఈ సంధికి ప్రాతిపదికగా ముందుగా పాకిస్తాన్ తన సైన్యాన్ని దాడి వచ్చిన కొండజాతుల వారిని ఉపసంహరించుకోవాలని సమితి కాశ్మీరు సంఘం నిర్ణయించింది. అవి ఉపసంహరించిన అనంతరం భారతి సైన్యంలో చాలవరకు ఉపసంహరించుకోవాలి. అయితే కాశ్మీరు భద్రతకు బాధ్యత పూర్తిగా భారత ప్రభుత్వానిదే అని సమితి కాశ్మీరు సంఘం నిర్ణయించింది.

ఆ తరువాత మూడో భాగంలో మాత్రమే జనవాక్య సేకరణ ప్రసక్తి ఉంది.

మొదటి రెండు భాగాలూ అమలు జరిగిన తరవాత, కాశ్మీరులో జనవాక్యం సేకరించే ఉద్దేశంతో భారతి పాకిస్తాన్‌లు రాయబారాలు ప్రారంభించాలని ఈ మూడో భాగం నిర్ణయించింది.

కాని రెండోభాగంలో మొదటి అంశాన్ని పాకిస్తాన్ ఎన్నడూ అమలు జరపలేదు. కాశ్మీరునుంచి తన సైన్యాలను ఉపసంహరించకపోగా, కొంతి భాగాన్ని కబళించి కూర్చుంది, అందువల్ల భారత సైనికోపసంహారణకు, జనవాక్య నిర్ధారణకు అవకాశమే లేకుండా పోయింది.

ఆ తరువాత సమితి కాశ్మీరు సంఘం మధ్యవర్తులు చేసిన తీర్మానాలు సైనికోపసంహారణకు, సంబంధించినవి.

కాని తీర్మానాలు ఏవీ సైనికోపసంహారణ, జనవాక్య సేకరణ ఏర్పాటులో జరగాలో ఏమరతులపై జరగాలో, అవేవీ మార్చలేదు.

మత ద్వేషప్రచారం మానాలనేది ఒక పరతు

ఇంతే కాదు. భారత ప్రభుత్వం సమితి కాశ్మీరు సంఘంతో జరిపినరాయబారాలు, ఎప్పటికీ, ఒకసిద్ధాంతంపై ఆధారపడి జరిగాయి. కాశ్మీరు అంతటా ప్రశాంతస్థితి ఏర్పడాలి. మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రచారం జరగకూడదు.

కాని పాకిస్తాన్ ఈ షరతుకూడా అతిక్రమించింది. పవిత్ర మతయుద్ధానికి తన దేశంలోనూ ఆజాద్ కాశ్మీర్‌లోనూ ప్రజలను రెచ్చగొట్టడానికి తీవ్రప్రచారం చేస్తోంది.

"ఎన్నికలు స్వేచ్ఛగాజరగాలంటే, మతావేశాలు రెచ్చగొట్టడానికివీల్లేదు."

పరిస్థితులూ మారిపోయాయి

వీనితోపాటు, 1948 తరవాతి ఇప్పటికి పరిస్థితులుకూడా ఎంతో మారిపోయాయి. భారత పాకిస్తాన్‌ల బలాబలాలు ఒకానొక స్థితిలో ఉన్నప్పుడు సమితి సంఘంతో ఈ రాయబారాలు జరిగాయి. ఆ పరిస్థితులు ఆధారంగా అప్పుడు ఒప్పందాలు జరిగాయి. ఆ తరవాత పరిస్థితులు మారిపోయాయి. పాకిస్తాన్ అమెరికాతో సైనిక సంధి చేసుకుంది. ఇంకా మరికొన్ని రాజ్యాలతో సైనిక సంధి చేసుకుంది. ఈ రాజ్యాలు పాకిస్తాన్‌కు రష్యన్లతో పోరాడ్డానికి ఇచ్చారో, ఇరుగులతో పోరాడ్డానికే ఇచ్చారో, యుద్ధ పరికరాల సహాయం ఇచ్చాయి. కాని తనపై శత్రుత్వంతో పొరుగునున్న ఈ రాజ్యం నిత్యం యుద్ధ ప్రలాపాలు చేస్తున్నదనే విషయాన్ని భారతదేశం గుర్తించకమానదు.

సమితి సైన్యంపంపడానికి ఎన్నడూ ఒప్పుకోరు

సమితి సైన్యాన్ని కాశ్మీరు పంపడం అనేది రాజ్యాంగవిరుద్ధం, న్యాయవిరుద్ధం, భారత రాజ్యాధికారాధిక్కారం అని శ్రీ మీనన్ అన్నారు.

భారతదేశం అనుమతి లేకుండా పరదేశ సైన్యాలు అడుగుపెట్టడానికి వీల్లేదు. ఇందుకు భారత ప్రభుత్వం ఎన్నడూ సమ్మతించదు.

శ్రీ కృష్ణమీనన్ పాకిస్తాన్ వాదానికి శుక్రవారం రాత్రి భద్రతా మండలిలో జవాబు చెప్పారు.

సైప్రస్‌లో ఇళ్లు కూల్చే అధికారం

నికోషియా, ఫిబ్రవరి 5: సైప్రస్‌లో విప్లవకారులు వాడే ఇళ్లను కూల్చివేలమట్టం చేసే అధికారం పోలీసులకు ఇస్తూ, సైప్రస్ గవర్నరు ఒక కొత్త శాసనం జారీ చేశారు.

పాక్ నేరం కప్పిపుచ్చి అన్యాయం చేస్తున్నారు

నెహ్రూవిమర్శ: కాశ్మీర్‌లో అన్యులజోక్యం తగదని పంత్ హెచ్చరిక

అలహాబాద్, ఫిబ్రవరి 6 : కాశ్మీరువిషయంలో భారతదేశానికి చాలా అన్యాయం జరిగిందని, ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు. పాకిస్తాన్ వల్ల జరిగిన దురాక్రమణ నేరమే అసలు సమస్యకు మూలం. ఈ నేరాన్ని కప్పిపుచ్చుతున్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

పరాయి రాజ్యాలకు చెందినవారి అధ్వర్యంలో కాశ్మీరులో జనవాక్యం సేకరించడంఅంటే, అక్కడి ప్రజలకు స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కు నిరాకరించినట్లేఅని. పండిట్ పంత్ బెంగుళూరులో బహిరంగసభలో అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ అలహాబాదులో ఇవాళ సాయంకాలం పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ, కాశ్మీరు గురించిన ఏ అంతర్జాతీయ ఒప్పందాన్నీ భారతదేశం అతిక్రమించలేదన్నారు. అయినా మనం వాగ్దానభంగం చేస్తున్నామని కొందరు ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోపించేవారు కాశ్మీరులో జనవాక్య సేకరణకు నిర్ణయమైన షరతులు అమలుజరగలేదని గమనించడం అవసరం అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన ప్రాంతంనుంచి సైన్యాలను ఉపసంహరించలేదు.

పాకిస్తాన్ సైనికోపసంహారణలతో సహా కొన్ని షరతులకు లోబడి భారతదేశం జనవాక్య సేకరణకు సమ్మతించింది. కాని తొమ్మిదేళ్లుగ కడిచినా షరతులేవి అమలుజరగలేదు.

కాశ్మీరు రాజ్యాంగ రచనకు నాలుగేళ్లు కృషిజరిగింది. చివరికి రాజ్యాంగం తయారయింది. దీనిని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగం నిర్మించుకోకుండా నివారించే హక్కు అధికారం ఎవరికీ లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

తొమ్మిదేళ్లలో కాశ్మీరు ఎంతో అభ్యున్నతి సాధించింది. అందువల్ల ఈ రాజ్యంలో శాంతి నిభంగపరిచే ఏ చర్యా తీసుకోకూడదు.

కాశ్మీరు కాశ్మీరీలదే

సభలో ఒకప్రక్కనుంచి "కాశ్మీరు భారతదేశానికి చెందినదే"అనే నినాదం వినవచ్చినప్పుడు, శ్రీ నెహ్రూ "కాశ్మీరు కాశ్మీరీలదేకాని మరెవరిదీ కాదు." అది మనసాత్తు కాదు" అని జవాబిచ్చారు.

కాశ్మీరులో, భారతదేశంలో, ఇతర రాష్ట్రాలలో పాలే, స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరగబోతున్నాయి. కాని పాకిస్తాన్‌లో ఇంతవరకూ ఎన్నికలే జరగలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీరులో ఎవరినీ జోక్యం చేసుకోనివ్వం

—పంత్

బెంగుళూరు, ఫిబ్రవరి 6: కాశ్మీరులో ఇతరులెవరినీ జోక్యం చేసుకోనిచ్చేది లేదని, భారత దేశీయాంగ మంత్రి పండిట్ పంత్ ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

కాశ్మీరు భవితవ్యాన్ని కాశ్మీరే నిర్ణయించుకోవాలనే పట్టుదలతో భారతదేశం కృషిచేసింది. కాశ్మీరు ప్రకారం తుదినిర్ణయం చేసుకోండన్నారు.

కాశ్మీరు భారతదేశంలోనే ఉండాలని చేసుకున్న నిర్ణయం, ఆ ప్రాంతపు ప్రజలు ఎవరి పెత్తనాలూ బలవంతాలకులోను కానవసరం లేకుండా స్వేచ్ఛగా చేసుకొన్న నిర్ణయం.

కాని అంతర్జాతీయ వ్యవహారాలలో మనం స్వతంత్రించి వ్యవహరిస్తున్నందుకు రోషం చెందిన కొన్ని రాజ్యాలూ పాకిస్తాన్‌కలిసి, ఎవరి జోక్యమూ లేకుండా కాశ్మీరీలు చేసుకున్న నిర్ణయాన్ని తారుమారు చెయ్యాలనే ప్రయత్నిస్తున్నాయి.

ఇతరులెవరో కాశ్మీరు విషయంలో జోక్యం చేసుకోవాలనీ, కాశ్మీర్‌ను బలవంతపెట్టి కొత్తదారి పట్టించాలనీ, అప్పుడే వారి నిర్ణయం స్వేచ్ఛగా చేసిన నిర్ణయం అవుతుందనీ ఈ రాజ్యాలు వాదిస్తున్నాయి.

కాని ఆజాద్ కాశ్మీర్‌లో "ఆజాదీ" (స్వాతంత్ర్యం) ఎంతవుందో, ఇటువంటి కొత్త నిర్ణయంలోకూడా స్వేచ్ఛ అంతే వుంటుంది, అని శ్రీ పంత్ అన్నారు.

భద్రతా మండలిలో ఇటీవల తీర్మానం జరిగినవిధం గమనించి, భారతీయులు అప్రమత్తులై ఉండాలని శ్రీ పంత్ హెచ్చరించారు.

కాశ్మీర్ భారతదేశంలో చేరిన తొమ్మిదేళ్ళలో ఎంతో అభివృద్ధి సాధించింది. ఆర్థిక సామాజిక సాంస్కృతి కరంగాలలో అభివృద్ధి సాధించడమే కాదు, స్వయంగా రాజ్యాంగం నిర్ణయించుకుంది. శాంతిని కాపాడుకుంది; ఇంక కొద్ది రోజుల్లో ఎన్నికలు జరుపుకోబోతున్నది.

పాకిస్తాన్ అంటే ఆజాద్ కాశ్మీర్ విస్మరించింది

కాని ఆజాద్ కాశ్మీర్‌లో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. అక్కడ అజాదీ మృగ్యం. అంతటా దుర్భిక్షం, దారిద్ర్యం వ్యాపించింది. అక్కడి ప్రజలు ఆకలితో అటమటిస్తున్నారు.

అక్కడ స్వపరిపాలనలేదు. వందలాది ప్రజలు నిర్బంధంలో ఉన్నారు. ఆజాద్ కాశ్మీర్ ప్రజలు యావన్మందీ పాకిస్తాన్‌పట్ల విసిగిపోయి విరోధభావంతో ఉన్నారు. పాకిస్తాన్ ఆధ్వర్యంలోకి వచ్చినది మొదలు వారికష్టాలకు బాధలకు మితిలేదు.

పరిస్థితులు ఇలా వుండగా భద్రతా మండలి ఆ విధంగా వ్యవహరించడం విస్మయకరంగా వుంది.

కాశ్మీరులో జనవాక్యం సేకరించాలని అడిగే హక్కు, అర్హత పాకిస్తాన్‌కు అసలే లేదు.

పాకిస్తాన్‌లో ఎన్నడూ ఏప్రభుత్వం పటుమని తొమ్మిదిమాసాలు ఉన్నది లేదు. అక్కడ ఎన్నికలే జరగలేదు. అసలు ఇప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం న్యాయంగా నిర్మితమైనదేనా అనేది సందేహించవలసిన విషయం. అది ఏ రాజ్యాంగంప్రకారంఎన్నుకొన్న ప్రభుత్వంకాదు. కాని కాశ్మీరులో కొంతి ప్రాంతంపైదౌర్జన్యంద్వారా అధికారం సంపాదించి, కాశ్మీర్ వ్యవహారాలలో ఇతరుల సహాయంవల్ల తిలదూర్చి, ఇతర ప్రాంతాలలో ఎన్నికలు జరపాలని ఇప్పుడు సట్టు బట్టుతోంది. పాకిస్తాన్‌లో ఎన్నికలు జరగలేదనే బెంగవారెవరికీ లేదు; కాశ్మీరులోజనవాక్యం గురించిమాత్రం మహా తాపత్రయ పడిపోతున్నారు.

కాశ్మీరులోభారతీయులకు కావలసిన దల్లా ఒక్కటే. అక్కడి ప్రజల శ్రేయస్సు. బలవంతాన జనవాక్య సేకరణ జరిపించే పక్షంలో కల్లోలం తప్పదు. అది కాశ్మీరు ప్రజలకూ, బహుశా ఇతర ప్రజలకు కూడా అనర్థకంగా పరిణమించగలదు అని శ్రీ పంత్ హెచ్చరించారు.

అమెరికాకు తాకట్టుపడిన పాక్ అసూయ

లక్నో, ఫిబ్రవరి 6 : భారతదేశంపై యుద్ధానికి దిగకలరని పాకిస్తాన్ చేస్తున్న బెదిరింపులూ, కాశ్మీర్‌పై భద్రతామండలి చేసిన తీర్మానాన్నీ తీవ్రంగా ఖండిస్తూ, లక్నో మహమ్మదీయులు సభజరిపి తీర్మానాలు చేశారు.

కాశ్మీరుకు సమితిసైన్యం పంపాలనడం భారత ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోడమే అని వీరు భద్రతామండలిని హెచ్చరించారు.

కాశ్మీరుకోసం, కాశ్మీరు ప్రజల కోసం ఎంత త్యాగానికైనా సరే సిద్ధమేనని శ్రీ నెహ్రూకు లక్నో మహమ్మదీయులు వాగ్దానం ఇచ్చారు.

అల్జీరియా, గోవా, కెన్యాలలో సాగుతున్న అమానుష చర్యలకు చీము కుట్టినంతైనా బాధపడని భద్రతామండలి శాంతి భద్రతలను భావిస్తున్న కాశ్మీరులోయ ప్రజల జీవనాన్ని కల్లోలమయం చెయ్యడానికి తలపెట్టడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఉత్తర ప్రదేశ్ మంత్రి శ్రీ సయిద్ అలీజహీర్ ఈ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

కొన్ని ఇతర రాజ్యాల వాదికే పాకిస్తాన్ కూడా భారతదేశం సాధిస్తున్న అభివృద్ధిమాసి కళ్లలో నిప్పులు పోసుకుంటోంది. అమెరికాకు తమ దేశాన్ని తాకట్టుపెట్టిన పాకిస్తాన్ వాయకులు తమ ప్రజల దృష్టిని ఇతరత్రా మరల్చడంకోసం ఇప్పుడు కాశ్మీరు సమస్యను తిరిగి మొదటికి తేవాలని చూస్తున్నారని శ్రీ అలీజహీర్ అన్నారు.

భద్రతామండలి పక్షపాతబుద్ధితో వ్యవహరించిందని ఆరోపించారు.

కరాచీలో శ్రీ నెహ్రూ బొమ్మను తగలపెట్టడం గురించి శ్రీ జహీర్ ఇలా అన్నారు: "ఇస్లాం పేరుచెప్పి, ఇస్లాం మతసంరక్షకుని, ఇస్లాం ప్రపంచంలో ఇస్లాం మతవ్యాపకులైన ఉత్తమునిని బొమ్మను వీరు దగ్ధంచేశారు" అన్నారు.

బర్మా పత్రిక హెచ్చరిక

రంగూన్, ఫిబ్రవరి 6: సమితితీర్మానంపట్ల భారత ప్రభుత్వం అవలంబించిన వైఖరిపై కొందరుచేస్తున్న విమర్శలలో న్యాయం లేదని రంగూన్ ఆంగ్లదిన పత్రిక "బర్మన్" వ్రాసింది.

కాశ్మీరులో జనవాక్య సేకరణలో అనేక చిక్కులున్నాయని, ఇప్పుడు కాదు, మొదటినుంచీ భారతదేశం హెచ్చరిస్తూనే వుందని ఈ పత్రిక వ్రాసింది. నిరక్షరాస్యులైన అక్కడి ప్రజలను మతం పేరు చెప్పి తప్పుదారి పట్టించడం, ఉద్రేకాలను రెచ్చగొట్టడం చాలా సులువు. భారతదేశం ఇందుకు భయపడ్డం న్యాయమే.

మొట్టమొదట పాకిస్తాన్ కాశ్మీర్‌తో చేసుకున్న యథాస్థితి ఒడంబడికను అతిక్రమించి వ్యవహరించిందనే సంగతిని ఐక్యరాజ్య సమితి సరిగా గ్రహించనేలేదు. నిజానికి భారతదేశంలో కాశ్మీరు చేరిపోతూ 1947లో చేసుకున్న సంధినే అమోదిస్తే, అసలు కాశ్మీరు సమస్యే ఉండదు. జనవాక్యం సేకరించడానికి ఇంక పిల్లేదని భారతదేశం వాదించడంలో పూర్తి న్యాయం ఉంది. అయితే అంతర్జాతీయ శాంతి సమస్యలేకోసం భారతదేశం జనవాక్య సేకరణకు ఒప్పుకోడమే మేలనిపిస్తోంది, అని ఈపత్రిక సలహా ఇచ్చింది.

అల్జీరియా

ఆసియా, ఆఫ్రికాల తీర్మానం

అమెరికా, బ్రిటన్‌ల వ్యతిరేకత

న్యూయార్క్, ఫిబ్రవరి 6: అల్జీరియా సమస్యను ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తిస్తూ శాంతియుత చర్చలద్వారా పరిష్కరించుకోవాలని సమితి రాజకీయసంఘంలో 18 ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఫ్రాన్సుతో పాటు బ్రిటన్, అమెరికాలు కూడా వ్యతిరేకించాయి. అల్జీరియా విషయం ఫ్రాన్సు ఆంతరంగిక వ్యవహారమే కావడంవల్ల సమితి జోక్యానికి విలులేదని బ్రిటిష్ ప్రతినిధి శ్రీ నోబెల్ అన్నారు. బయటివారి జోక్యంవల్ల పరిస్థితి మరీ అధ్వాన్నం కాకుండని అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జ్ అన్నారు.

700 జాతీయవాదుల వధ

అల్జీర్స్, ఫిబ్రవరి 6: గత వారంలో అల్జీరియాలో ఫ్రెంచి సైనికులకూ, జాతీయవాదులకూ జరిగిన సంఘర్షణలలో మొత్తం ఏడువందలమంది జాతీయవాదులూ, 45 మంది ఫ్రెంచిసైనికులూ మరణించారని ఫ్రెంచి ప్రతినిధి వర్సన్నిహితులద్వారా తెలుస్తోంది. 1954 లో ఈ పోరాటం ప్రారంభమైంది మొదలు 17 వేలమంది జాతీయవాదులు, 2500 మంది ఫ్రెంచి సైనికులూ మరణించారని ఆధికారికాలు అంచనా.

ఫ్రెంచి రక్షణమంత్రి అల్జీరియా వెడతారట

అల్జీరియాలో ఒకవారం రోజుల పాటు పర్యటించడానికి ఫ్రెంచి రక్షణ మంత్రి శ్రీ బూర్జెస్ త్వరలోనే బయలుదేరి వెడతారని పారిస్‌నుంచి వచ్చిన వార్తల వల్ల తెలుస్తోంది. అల్జీరియాలోని ఫ్రెంచిమంత్రి శ్రీ రాబర్ట్ లాజోయ్ అచట పమ్మెను గురించి, సమితివర్పను గురించి ప్రభుత్వంతో సంప్రదించడానికి పారిస్ వచ్చారు.

ఫ్రెంచి సైనికులు జరిపిన చర్యల వల్ల అల్జీరియాలో మొత్తం మీద ఈ రోజు 99 మంది జాతీయవాదులు మరణించారు. నిన్న కనీసం 19 మంది మరణించి ఉంటారు.

జాతీయ వాదుల అధీనంలో సివిల్ సైనికోద్యోగులు, ప్రజలు కలిసి మొత్తం 244 మంది కైదీలుగా ఉన్నారనీ, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ఈ శిబిరాలను చూడలేదనీ ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పారిస్‌లో అన్నారు.

ఈజిప్టుపై దాడి ఉద్దేశ్యం

నాసర్‌ను తొలగించాలనే

లండన్, ఫిబ్రవరి 5: సైనిక బడ్జెట్‌కు మరొక 890 లక్షల పౌనులు అదనంగా కేటాయించాలన్న ప్రతిపాదనపై మాట్లాడుతూ, ఈజిప్టుపై బ్రిటిష్, ఫ్రాన్సులు జరిపిన సైనికచర్య అసలు రహస్యాలను మాజీ కార్మికపక్ష యుద్ధశాఖామంత్రి జాన్ స్ట్రాచీ బయటపెట్టారు. ఈచర్యలను అసలు ఆగస్టులో జరపాలనే తలపెట్టారట. అలెగ్జాండ్రియాలో దళాలను దింపి, తిన్నగా కైరోపంపి శ్రీ నాసర్‌ను పదవీచ్యుతుని చేయాలని ఆసలు మొదట్లో పథకం వేశారట. ఈ రహస్య పథకం ఎవ్వరికీ తెలియకుండా 'మస్కిటీర్' అని రహస్యంపేరు పెట్టారట. కాని ఈ పథకం ఏమీ సాగలేదన్నారు. అనంతరం బ్రిటన్ సైనిక చర్యలు ఎంతో నెమ్మదిగాను, అధిక వ్యయంతోను జరిగాయని ఈయన విమర్శించాడు. జాతీయ సైనిక దళాలను రద్దుచేసి, మామూలు యుద్ధపటాలాలను సెంపాందించాలన్నారు. సైప్రస్, లిబియాలలోని బ్రిటిష్ సైనికస్థావరాలకు ఏమీ విలువలేక పోయిందన్నారు. అక్కడి ప్రజలు ఈ స్థావరాలకు ప్రతికూలంగా ఉన్నారనీ, విటివల్ల ప్రభుత్వానికి ఖర్చుమాత్రమేగాని ఫలితం ఏమీ లేదనీ అన్నారు.

మాజీ కార్మిక రక్షణమంత్రి శ్రీ షిన్‌వెల్ కూడా సైనికచర్యలను విమర్శించారు. కొన్ని నెలలు ముందుగానే ప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేసుకున్నా, 20 వేల సైన్యాన్ని దాటడానికి బ్రిటిష్‌సైన్యం మూడువారాలు తీసికొందనీ, సైనిక పరిపాలనలోని లోపాలను పరిశీలించాలనీ ఆయన అన్నాడు.

పాకిస్తాన్ అధికారాన్ని పడగొట్టి హక్కులు సాధించండి

ఆజాద్ కాశ్మీర్ పత్రిక విజ్ఞప్తి: ఎన్నికలు జరపాలని ఆందోళన

శ్రీనగర్, ఫిబ్రవరి 6 : పాకిస్తాన్ అధికారాన్ని, ప్రాబల్యాన్ని వదలగొట్టుకోడానికి సర్వవిధాలా కృషిచేసి, 'ఆజాద్ కాశ్మీర్' ప్రజలు తమ హక్కులను సాధించుకోవాలని, ఆ ప్రాంతంలో ప్రచురితమయ్యే 'తేజ్‌మన్ కాశ్మీర్' అనే వారపత్రిక అక్కడి ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

పాకిస్తాన్‌కు వచ్చిన కాశ్మీరీ ముస్లిం శరణార్థులను రాజకీయంగా అస్పృశ్యులన్నట్లు హేయంగా చూస్తున్నారనీ, ఆజాద్ కాశ్మీర్ ప్రజలకు స్వయంగా ప్రభుత్వం నిర్మించుకునే హక్కును నిరాకరించారనీ, ఈ పత్రిక పాకిస్తాన్ ప్రభుత్వంపై ఆరోపించింది. ఈ సమస్య ప్రపంచ

ఐక్య పథకం మంచిదే అని సౌదీ రాజు భావం

అపోహలు తొలగినట్లు అమెరికా అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 6: పశ్చిమాసియా ఆర్థిక సైనిక సహాయానికి అమెరికా అధ్యక్షులు తలపెట్టిన పథకం మంచిదే అని సౌదీ రాజు, అమెరికా సౌదీ అరేబియాల మధ్య అభిప్రాయభేదాలూ సందేహాలూ తీరిపోయినాయని శ్రీ ఐసెన్‌హోవర్ ఇవాళ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

ఐసెన్ హోవర్ పథకం, అరబ్ రాజ్యాలు శ్రద్ధగా ఆలోచించి పరిశీలించ వలసినదే అని సౌదీ రాజు అన్నారు.

సౌదీ అరేబియారాజు సౌదీ పత్రికా సమావేశం ఇవాళ అనుకోకుండా హడావుడిగా ఏర్పాటయింది.

ఇంతకుముందు ఒక సారి శ్రీ ఐసెన్ హోవర్ వివరీకరణ తమకు తృప్తి కలిగించినట్లు సౌదీ రాజు చెప్పారు.

కాని ఐసెన్‌హోవర్ పథకాన్ని గురించి వారు సుముఖభావం ప్రకటించడం ఇదే మొదటిసారి.

సౌదీ రాజు పత్రికా సమావేశానికి పరిగా కొద్దిసేపు ముందే, ఐసెన్ హోవర్ పథకాన్ని అరబ్ రాజ్యాలలో సుముఖభావం కలుగ చెయ్యడానికి కృషిచెయ్యగలరని లెబనాన్ విదేశాంగ మంత్రి శ్రీ చార్లెస్ మాలిక్ అమెరికా అధ్యక్షునికి వాగ్దానం ఇచ్చారు. అలా వాగ్దానం ఇచ్చినట్లు శ్రీ మాలిక్ విలేకరులతో చెప్పారు. అరబ్ రాజ్యాలలో సుముఖ భావాలు కలుగచెయ్యడం ఎంత కష్టమో తెలుసుకనుక తనకు కూడా శ్రీ మాలిక్ అన్నారు.

సౌదీ సైన్యాభివృద్ధికి అమెరికా సహాయం

సౌదీ అరేబియాలో దహ్రాన్ విమానాశ్రయాన్ని అమెరికాను ఇంకా వాడుకొనిచ్చే విషయమై వాషింగ్టన్ నుంచి వెళ్ళిపోయే లోపుగానే శ్రీ ఐసెన్ హోవర్‌తో ఒప్పందం కుదుర్చుకోగలరని సౌదీ రాజుల విలేకరులకు అభిప్రాయం అన్నారు.

ఇవాళ ఇరాక్ యువరాజుతోనూ, లెబనాన్ విదేశాంగమంత్రితోనూ చర్చించినట్లు శ్రీ ఐసెన్‌హోవర్ విలేకరులకు తెలిపారు. అమెరికా చేస్తున్న కృషిని వారు న్యాయంగా ఉదారంగా గమనించినందుకు అమెరికా అగ్రక్షులు కృతజ్ఞత తెలిపారు.

ఇజ్రేల్ గాజా అకాబాల నుంచి ఉపసంహరణ విషయంలో సమితి తీర్మానాలను అమలుజరుపుతుందనే తమ విశ్వాసం అన్నారు.

ఐక్యరాజ్యసమితి సృష్టించిన ఇజ్రేల్ మానవుల అభిప్రాయాలపట్ల మన్నన చూపగలదన్నారు.

సమితి ఆదేశించే పక్షంలో అమెరికా ఇజ్రేల్‌పై ఆర్థిక ఆంక్షలు విధిస్తుందా అని ఒక విలేఖరి ప్రశ్నించారు. సమితి ముందు ఏంచేస్తుందో ఊహించకూడదని శ్రీ ఐసెన్‌హోవర్ జవాబిచ్చారు. అయితే సమితి సమర్థించడానికి అమెరికా కట్టుబడి ఉందన్నారు.

సూయజ్ కాలువలో ఇజ్రేల్ నౌకలపై ఈజిప్టు విధించిన ఆంక్ష 1888 సంధికి విరుద్ధం అన్నారు. పశ్చిమాసియాలో ప్రతి రాజ్యం హక్కులను కాపాడ్డానికి అమెరికా ప్రయత్నించడంలేదని ఎవరూ అనుమానించరని ఆశిస్తున్నారని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

బ్రిటిష్ ప్రధానితో సమావేశం

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో ఎప్పుడు ఎక్కడ సమావేశం కాదలరో తెలపడానికి శ్రీ ఐసెన్‌హోవర్ నిరాకరించారు.

(బెర్ముడాలో వీరిద్దరూ సమావేశం కావచ్చని ఇటీవలవార్త (ప్రచారమైంది)

యూరప్‌కు పెట్రోల్ సరఫరా

పెట్రోల్ కొరతవల్ల యూరప్ చేలకరవకుండా అమెరికా సహాయం చెయ్యవలసిందే అన్నారు. అమెరికాకు ఉన్న రవాణాశక్తి పెట్రోల్ సంపద వినియోగించి యూరప్‌కు సహాయపడాలన్నారు.

నగరంలో పట్టపగలు చోరీ

హైదరాబాదు, ఫిబ్రవరి 6: నిన్న పట్టపగలు ఇక్కడ మరొక దొంతనం జరిగింది. పేట్ ఖన్నాలో ఒక గృహస్థుతన బంధువుల ఇంటిలో ఆపద వచ్చిందని తెలుసుకొని పరామర్శకు వెళ్లాడు. సాయంత్రం తిరిగి వచ్చి చూసేసరికి దొంగలు ఇల్లు దోచుకుపోయారు. ఇంట్లోని బంగారు నగలు పట్టుచీరెలు వెండి సామాను అంతా దాదాపు రు. 2 వేల సొమ్ము దొంగలు దోచుకున్నారు.

తాళాలు బద్దలుగొట్టి కిటికీ గుచలు వంచి, నాగవాసం లాగివేసి పట్టపగలు జరిపే దొంతనాలను పోలీసులు అరికట్టలేకపోవడం నగరవాసులలో చాలా ఆందోళన కలిగిస్తోంది.

బరంపురం సభలో శ్రీ ధేబర్ వివరణ

(1వ పేజీ తరువాయి)

రించామనే ఖ్యాతి మనకు దక్కింది."

"అంతరంగికంగా దేశంలో ఆదర్శప్రాయమైన ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ఎవరు ఏ దృష్టితో చూచినప్పటికీ ఇంత విశాలమైన ప్రజాస్వామ్యం మరింకెక్కడా లేదు. దేశీయ వ్యవహారాలలోను, విదేశీయ వ్యవహారాలలోను కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సర్వ ప్రపంచం మెచ్చుకుంటోంది."

"భారతదేశంలోని కిమ్యూనిస్టులకు నిర్దిష్టవిధానం అంటూ ఏమీ లేదు. వారి భావాలన్నీ బయటనుంచి ఎరువు తెచ్చుకున్నవే. విదేశాలనుంచి ఛర్మాలాలు వస్తేప్ప కమ్యూనిష్టులు స్వతంత్రించి ఏమీ చెయ్యలేరు. దేశ పరిపాలన పొరపాటున వారి హస్తగతమైతే ప్రజలగతి దుర్గతే. కారణం వారి విధానం హింసాయుతం, దౌర్జన్య పూరితం కాబట్టి. జనసంఘం మొదలైన ఇతర ప్రతిపక్షాలు కూడా ఏ విధంగాను సంతృప్తికరంగా లేవు. ఇక స్వతంత్ర అభ్యర్థులు ఏపక్షానికి చెందనివారు కాబట్టి వారిని నమ్మి పరిపాలన వప్పగించటం శ్రేయస్కరం కాదు."

"గత 7 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు అమలుజరిపిన అభివృద్ధి కార్యక్రమాల మూలంగా ఈనాడు దేశంలో తిండి, గుడ్డ సమస్యలు కొంతవరకు పరిష్కారమయ్యాయనే చెప్పాలి. దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించటానికి రెండవ పంచవర్ష ప్రణాళికలో అనేక ముఖ్యమైన వ్యవసాయ, పారిశ్రామిక కార్యక్రమాలకు పూనుకున్నాం."

"భారతప్రభుత్వం ముఖ్యంగా బరిస్సా అభివృద్ధికి ఎంతో కృషి చేసింది. హీరాకుడ్, దూదుమా, పాపికొండలు, రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ మొదలైనవన్నీ ఇక్కడ ఏర్పాటుచెయ్యటం ఇందుకు నిదర్శనం. గణతంత్ర పరిపక్వతవారు అధికారంలో ఉండగా ప్రజల ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి ఎలాంటి కృషిచెయ్యకుండా ఈనాడు పరిపాలన తమకు వప్పగించమని ఏలా కోరగలుగుతున్నారో నాకు అర్థంకాకుండాఉంది."

"రెండవ పంచవర్ష ప్రణాళికద్వారా కాంగ్రెసు ప్రజలకు పుష్టికరమైన ఆహారాన్నీ, తదితర జీవితావసరాలను తీరుస్తుంది. జాతీయ అభివృద్ధి ప్రణాళికల ద్వారా ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి రోడ్లు వేయటం జరుగుతుంది. ప్రజలకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూకూడా పని లభింపజేసే నిమిత్తం అనేక చిన్న పరిశ్రమలు పెద్ద పరిశ్రమలు ఏర్పాటుచేస్తారు."

"కాంగ్రెసు ఇంతవరకూ చేసిన సేవను గుర్తించి, ఇకమీదట అమలు జరుపనున్న కార్యక్రమాలను తెలుసుకుని ఎన్నికలలో పాల్గొనగలరని ఆశిస్తున్నాను."

గుడివాడ పురపాలకసంఘ సమావేశం

గుడివాడ, ఫిబ్రవరి 4: స్థానిక పురపాలకసంఘ సాధారణ సమావేశం పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎమ్. వి. ఎస్. బ్రహ్మానందం అధ్యక్షతను జరిగినది. ప్రసూతి, శిశుసంక్షేమ కేంద్ర ఉద్యోగులకు రుస్తులకుగాను భత్యం మంజూరుచేస్తూ సమావేశంలో తీర్మానించడమైనది.

పురపాలకసంఘ ప్రసూతి వైద్యశాలకు వైద్యానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాలపొడిని కార్మికులవాడలో పేదలపిల్లలకు పంచిపెట్టడానికి వైద్యశాఖాధికారిణి చేతవాడలోని స్త్రీలకు ఉచితంగా సలహా ఇప్పించి సహాయంచేయడానికికూడా పురపాలకసంఘం తీర్మానించినది.

కాశ్మీరుపై బలవంతపు పరిష్కారం తగదు

భద్రతామండలికి ఫ్రెంచివిదేశాంగమంత్రి హెచ్చరిక

న్యూయార్కు, ఫిబ్రవరి 6:— కాశ్మీరు సమస్య పురస్కరించుకుని భద్రతామండలి బలవంతాన ఏదో పరిష్కారాన్ని భారతదేశంపై విధించే ఆధికారం లేదని, ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ పినో అన్నారు.

భద్రతామండలితో నిమిత్తం లేకుండా భారతదేశం, పాకిస్తాన్ ఇతరత్రా కాశ్మీరు సమస్యను పరిష్కరించుకుంటే తమకు సంతోషం అని శ్రీ పినో అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగించిన భద్రతామండలి సమావేశానికి శుక్రవారం సాయంకాలం ఫ్రాన్స్ తరఫున శ్రీ పినో హాజరౌతారు.

[కాశ్మీరు సమస్యకు సంబంధించిన ఇతర వార్తలు 4 వ పేజీలో]

కాంగ్రెస్‌నుగెల్పించాలి శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

త్వాన్ని నిలకొల్పేశక్తి ఒక్క కాంగ్రెసుకే ఉంది. ఐతే, ఎన్నికలు శాంతియుతంగాను, ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు లేకుండాను, మనం ఎన్నికలు జరుపుకోవాలి. మనం మన ఉన్నతి ప్రమాణాన్ని కోల్పోవకూడదు.

మనుష్యులు మంచివారే; మంచి ఫలితమే లేదు

ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు మొదలైన ప్రతిపక్షాలను శ్రీ నెహ్రూ విమర్శించారు. హింసాబ్యాలా అధికారం చేపట్టాలని కమ్యూనిస్టుపార్టీ విధానమనీ, ఇది ఈ కాలానికి చెందిన విధానం కాదనీ, పైగా ఇది భారతదేశ పరిస్థితులకు ఏ మాత్రం సరిపడదనీ అన్నారు.

"పోతే, ప్రజాసోషలిస్టు పక్షం పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని అంగీకరించిందే కాని ఎంతో బాధ్యతారాహిత్యంగా వర్తిస్తోంది. ఈ పక్షం గురుతర బాధ్యతలతో ప్రవర్తిస్తుందని ఎవ్వరికీ తోచదు. ఒకచోట కమ్యూనిస్టు పక్షంతోను, మరోచోట జనసంఘంతోను ఎన్నికల పొత్తులు కుదుర్చుకుంది. తన స్థానంలో తాను ఉండి, కాంగ్రెస్ చేసేపనులను జాగ్రత్తగా పరిశీలిస్తూ, ప్రజాసోషలిస్టు పక్షం కాంగ్రెస్‌ను అదుపులో ఉంచాలి. ఇందువల్ల ఈపక్షం తప్పదారి పట్టడానికి వీలుండదు. ప్రజాసోషలిస్టు పక్షంలో కొంతమంది మంచివారే ఉన్నారు. కాని పార్టీగా, ఈ పక్షం సాధించిన మంచి ఫలితం ఏమీ లేదు."

"ఇంతకు భిన్నంగా, కాంగ్రెసు దేశానికి ఎంతో సేవచేసింది. దేశాన్ని సమైక్యం చేసి, కులమతాలనే గోడలను విచ్ఛిన్నం చేసింది."

పశువులను పూజించడమే కాదు

"గోవధకు వ్యతిరేకంగా కొంతమంది ఆందోళన చేస్తున్నారు. కాని నాకు గోవులూ, గుర్రానికి గల భేదం ఏమీ కనిపించడం లేదు. వ్యవసాయ పనులకు పశువులు ఎంతో ఉపయోగమని మన అందరికీ తెలుసు. కాని మనం చేయవలసింది పశువులను పూజించడమే కాదు. వాటిని మనం రక్షించుకోవాలి. ఇతర దేశాలలో గోవులను ఎంతో జాగ్రత్తగా చూస్తారు. కాని గోవును పూజించే మన భారతదేశంలో గోవులను సరిగా పోషించడంలేదు. దీనివల్ల ఫలితం ఏమంటే, ఆ గోవులకు దురాగ్రహం వచ్చి, పంటలను నాశనం చేస్తాయి."

ప్రతి గ్రామంలోను జాతీయాభివృద్ధి పథకం

ద్వితీయ ప్రణాళికను ప్రస్తావించి, గ్రామాలలో విప్లవాత్మక మార్పులకు కారణమయిన జాతీయాభివృద్ధి కార్యక్రమాలను 14 కోట్లవరకూ వున్న రెండు లక్షల ఇరవై వేల గ్రామాలలో ప్రారంభించారన్నారు. వచ్చే విగు సంవత్సరాలలోనూ ప్రతి గ్రామంలోనూ ఈ పథకం అమలు చేస్తారన్నారు. ఈ కాలములో భారీ, గ్రామ పరిశ్రమలుకూడా ఎంతో అభివృద్ధిచెందుతాయన్నారు. కమ్యూనిస్టులు అధికారంలోనికి వస్తే ఈ పథకాల వన్నిటినీ మార్చివేస్తారు. ఈ ప్రణాళికలను మార్చివేస్తే, దేశాభ్యుదయం అనేది పూజ్యం కాగుండి అన్నారు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే దేశాభ్యుదయం కొనసాగించడానికి కాంగ్రెసుకే ఓటుచేయవలసి ఉంది అని.

తన నియోజక వర్గంలో పైని గ్రామములో ఒకసభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ కాంగ్రెసుకు ఓటు చేయవలసిన అవసరాన్ని వివరించారు. దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను ఏదో మంత్రశక్తితో ఒక రాత్రిలో మార్చలేమనీ, ఇందుకు కోట్లాది ప్రజల దీక్ష అవసరమనీ అన్నారు. వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తులను అధికం చేయవలసిందని కూడా ఆయన కోరారు.

ఉపసంహరణకు ఇజ్రేల్ పరతులు

హామీలు అవసరం అని ప్రకటన

న్యూయార్కు, ఫిబ్రవరి 6: అకాబా ప్రాంతంలో పరస్పర విరోధ చర్యలు మానుకునే విషయంలో ఈజిప్టువద్ద హామీలు తీసుకోవాలని, సమితి కార్యదర్శిని ఆడిగినట్లు, ఇజ్రేల్ ప్రభుత్వం ప్రకటించింది.

దీనిపైనా ఇతరసమస్యలపైనా సుముఖమైన జవాబులు లభిస్తే, అది సమితి తీర్మానాలను పాటించడానికి ఇజ్రేల్‌కు సదుపాయం కలుగచేస్తుంది, అని ఇజ్రేలీ ప్రతినిధులు అన్నారు.

యుద్ధ ఖైదీల విడుదల

జెనీవా, ఫిబ్రవరి 6: ఇటీవల ఇజ్రేల్‌కు చిక్కిన 500 మంది ఈజిప్షియన్ యుద్ధ ఖైదీలను అందరినీ ఈజిప్టుకు, ఈజిప్టుకు చిక్కిన నలుగురు ఇజ్రేలీ ఖైదీలను ఇజ్రేల్‌కు అప్పగించే పని పూర్తయిందని రెడ్‌క్రాస్ అంతర్జాతీయ సంస్థ ప్రకటించింది.

ఇజ్రేల్ ఆరోపణ నిరాధారం

కైరో, ఫిబ్రవరి 6: ఇప్పటికీ ఇజ్రేల్ ఆక్రమణలో ఉన్న రాఫాపద్ద, ముళ్లతీగె కట్టుతున్న ఇజ్రేలీ సైనికులపై సమితిసైనికులు తుపాకులు కాల్చారని ఇజ్రేల్ ప్రభుత్వం చేసిన ఆరోపణను సమితి అధికారులు పరిశీలించి, ఈ ఆరోపణ నిరాధారం అని ప్రకటించారు.

ఫిబ్రవరి 1 న సంభవించిన విధంగా మళ్లీ సంఘర్షణలు సంభవించకుండా నివారించడానికి ఇజ్రేల్ ముళ్లతీగెలు కట్టుతోందిట.

సమితి సైనికులవద్ద ఉన్న తుపాకులు మందుగుండు సామగ్రి పరిశీలించగా, సైనికులు ఇని వాడలేదనికూడా రుజువైందని సమితి అధికారులు ప్రకటించారు.

చేపలబోటుపై సిరియన్ల తుపాకికాల్పులు

లండన్, ఫిబ్రవరి 6: గెలీలీ సరస్సులో ఒక ఇజ్రేలీ చేపలబోటుపైన సిరియన్ సైనికులు ఇవాళ 45 నిముషాల సేపు తుపాకులు కాల్చారని, ఇజ్రేల్ రేడియో తెలుపుతోంది.

బ్రిటిష్ బాంబర్ విమానాల సరఫరా

ఈ వేసవిలో ప్రారంభం

లండన్, ఫిబ్రవరి 6: ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ సంస్థ నుంచి భారతదేశం కొనుగోలుచేసిన 68 కాన్‌బెర్రా జెట్ విమానాల సరఫరా, యీ వేసవిలోనే ప్రారంభం అవుతుంది.

ఈ విమానాలు, తదితర వస్తుసామగ్రి కింద, భారతదేశం రెండుకోట్ల పైచిలుకు స్టెర్లింగును ఖర్చుపెడుతున్నది.

ఈ కాన్‌బెర్రా విమానాలలో కొన్నిటిని, బ్రిటన్‌లో శిక్షణ పొందుతున్న భారతీయ వైమానికులు కొందరు స్వయంగా గమ్యస్థానానికి చేరుస్తారు.

మొత్తం 68 విమానాలలో 64 ఎనిమిదవ నెంబరు బాంబర్ విమానాలు, 8 (ఏడవ నెంబరు) శిక్షణ విమానాలను ఫోటో తీసే చిహరా విమానాలు, 6 నాలుగవ నెంబరు శిక్షణ విమానాలు ఉన్నాయి.

భారత సిబ్బందికి శిక్షణ

రోల్స్‌రాయిస్ ఫ్యాక్టరీలవద్ద గల ఇంగ్లీషు ఎలెక్ట్రిక్స్ సాంకేతిక పాఠశాలలో భారతి సిబ్బంది శిక్షణ పొందుతారు. ఇక్కడ తయారయ్యే ఇంజన్లు అత్యుత్తమ తరగతివని ప్రసిద్ధి చెందాయి.

బ్రిటిష్ యుద్ధ విమానాల సప్లయిలో మాకు యీ భారత కొనుగోలు చాలా భారీదనీ. యింతపెద్ద పథకం యిదివరలో బహుశా అరుదుగా తలెత్తిందనీ బ్రిటిష్ విమాన నిర్మాతల సంఘం ప్రకటించింది.

ప్రస్తుతం భారతదేశం ఖరీదుచేసిన బాంబర్ విమానాలవంటివి బ్రిటన్, పెరూవియా దేశాల వైమానిక దళాల్లో ఉపయోగిస్తున్నారు. ఈ విమానాలు అత్యుత్తమమైనవని 18 పర్యాయాలు ప్రపంచ పోటీలలో బుజువైనవి. 1955 లో యీ తరహా విమానాలు కొన్నిచోట్ల 65890 అడుగులఎత్తు 3 కొండలు యింతవరకు మనకే విమానం గూడా అధిగమించలేక పోయింది. ఇది ఒక్కరోజులో అట్లాంటిక్ మహాసముద్రాన్ని రెండు పర్యాయాలు దాటివచ్చాయి.

ఈ విమానం, 1954 జులైలో ఫారస్ బరోనుంచి సైప్రస్‌కు గల 2270 మైళ్లదూరాన్ని సగటున గంటకు 650 మైళ్లచొప్పున ప్రయాణం చేసింది.

విదేశవిధానంపై ప్రజాభిప్రాయం

కృష్ణమీనన్‌ను పెట్టడంలో అర్థం

బొంబాయి ఓటర్లకు నెహ్రూ విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 6: భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాలపై ప్రజాభిప్రాయానికి గీటురాయిగా బొంబాయి నగరప్రజలు ఎన్నికలలో వ్యవహరించాలని, అందువల్లనే ప్రభుత్వ విధానాలతో ఎంతో కీలంగా సన్నిహితి సంబంధం ఉన్న శ్రీ కృష్ణమీనన్ అక్కడ పోటీ చేస్తున్నారనీ, బొంబాయి నగర ఓటర్లకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు చేయవలసిందనీ, ఈ విషయమై ప్రతి అభ్యర్థినీ వ్యక్తిగతంగా పేర్కొనకపోయినా, శ్రీ కృష్ణమీనన్ విషయం మాత్రం వివరించవలసి ఉందని శ్రీ నెహ్రూ అన్నారు.

"భారత స్వాతంత్ర్య పోరాటంలో బొంబాయి నగరం చరిత్రాత్మకమైన పాత్ర వహించడమే కాకుండా, మన పరిశ్రమాభివృద్ధిలో కూడా ప్రముఖ పాత్ర వహించింది. ఈ నగరంలోని ఓటర్లంతా కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు చేస్తారని ఆశిస్తున్నాను.

ఐతే ఒక్క శ్రీ కృష్ణమీనన్‌ను గురించి కొంత చెప్పవలసిఉంది. ఎందుచేతనంటే ప్రస్తుతం ఆయన మనకు జాతీయ ప్రాముఖ్యంగల క్లిష్టసమస్యపై సమితిలో అవిరామ కృషిచేస్తున్నారు. బొంబాయినుండి పోటీచేయమని శ్రీ మీనన్‌ను మేం అభ్యర్థించాం. ఎందుచేతనంటే కాంగ్రెసుసంస్థ, భారత ప్రభుత్వమూ అనుసరిస్తున్న ముఖ్య విదేశాంగ విధానాలపై బొంబాయి ప్రజల అభిప్రాయం తెలిసికొనడానికి అవకాశం ఉంటుంది. ఈవిధానాలలో శ్రీ కృష్ణమీనన్ అనేక సంవత్సరాలుగా ముడిపడి ఉన్నారు. ఏవరం లోనూ చేరకూడదని భారతి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై భారత రాజకీయ కేంద్రమైన బొంబాయి ప్రజల అభిప్రాయం తెలిసికొనడం సమంజసమని భావించాము. పైగా పంచశీలకు, బాండుంగ్ సూత్రాలకూ భారత ప్రభుత్వం కట్టుబడిఉంది. ఈ బాండుంగ్ సూత్రాలవల్ల ఇటు ఆగ్నేయాసియాలోను, అటు అరబ్ రాజ్యాలతోనూ సఖ్యత పెంపొందించుకొన్నాము. కొన్ని విషయాలలో వీటితో మనం ఏకీభవించకపోయినా, సహకారంఅలవరచుకొన్నాముతఃవిధానాలవల్లనే భారత దేశం అంతర్జాతీయరంగంలో విశిష్టస్థానాన్ని అక్రమించి, ప్రపంచశాంతికీ, వివిధ దేశాల సఖ్యతకూ కృషిచేస్తోంది. ఈ విధానానికి శ్రీ కృష్ణమీనన్ తు, చ తప్పకుండా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక్క మనకే కాకుండా ఇతరులకు కూడా ముఖ్యమైన విషయంపై భద్రతామండలిలో శ్రీ కృష్ణమీనన్ భారతదేశ విధానాన్ని ఎంతో అద్భుతంగా వివరించారు. భద్రతామండలిలో ఆయన చేసిన వాదానికి భారతప్రభుత్వ అనుమతి పూర్తిగా ఉందని స్పష్టం చేస్తున్నాను."

"ప్రస్తుతం శ్రీ కృష్ణమీనన్ రాజ్యసభలో సభ్యుడు. రాజ్యసభ సభ్యుడుగా ఆయన ఇకముందుకూడా ఉండడం ఎంతో శ్రేయస్కరం. లేదా మరో నియోజకవర్గంనుంచి పోటీచేయవచ్చు కూడా. కాని ప్రభుత్వ విదేశాంగ విధానానికి బొంబాయినగరమే గీటురాయి అని భావించాము. భారతప్రభుత్వం [illegible] రిస్తున్న విధానాలను భారతప్ర[illegible] హృదయపూర్వకంగా సమర్థిస్తున్న[illegible] ప్రపంచానికి స్పష్టంచేయడానికి [illegible] కృష్ణమీనన్ బొంబాయినుండి [illegible] చేస్తున్నారు. ఇప్పుడాయన భద్రతామండలిలో గురుతర బాధ్యతగల పనిలో నిమగ్నులై ఉన్నందువల్ల, ఎన్నికల ప్రచారం చేసికొనడానికి ఆయనకు తీరిక చిక్కడం సులభం కాదు. అందువల్ల నేను ఈ విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీ కృష్ణమీనన్‌ను బొంబాయి ప్రజలు పూర్తిగా సమర్థించి, విభిన్న వర్గాల సవాళ్లకు తగిన సమాధానం చెప్పగలరని విశ్వసిస్తున్నాను."

గోల్ఫ్‌క్లబ్‌లు ఆయుధాలు కావని తీర్పు

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 6: గోల్ఫ్ క్లబ్‌లు ఉన్నందుకు, ప్రమాదకరమైన ఆయుధాలు చేతిబట్టి తిరుగుతున్నారని దక్షిణాఫ్రికాలో కొందరు అధికారులు ఇద్దరు ఆఫ్రికన్‌లపై నేరారోపణ చేశారు. న్యాయస్థానంలో మేజస్ట్రేటు అవి ఆయుధాలు కావని తీర్పు చెప్పి, ఆఫ్రికన్‌లు ఇద్దరినీ విడిచిపెట్టారు.

గుడివాడలో కలరా ఇరువురి మృతి

గుడివాడ, ఫిబ్రవరి 4: గుడివాడలో కొన్ని వాగుల్లలో కలరావ్యాపించినది. ఇంతవరకు కలరావచ్చిన 11 గురిలో ఇరువురు మరణించారు.

మరొకటికూడా వ్యాపిస్తున్నది. మరణించిన వారిలో ఆరుగురిలో ఇరువురు మృతిచెందారు.

పురపాలక సంఘ ఆరోగ్యశాఖాధికారులు కలరా ఇంజక్షనులు ఇచ్చి, బీరాలుచేసే పరిస్థితి అదుపులోనికి తేవడానికి తగిన చర్యలు జరుపుతున్నారు.

(స్వ. వి.)

విదేశాంగ విధానం: ధేబర్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

రిస్తున్నది. ఇక ముందు కూడా ప్రపంచంలో ఎక్కడ అయినా సరే సర్వ రక్షణకు, పరిపాలనకు అనుగుణమైన విధానాన్నే అనుసరిస్తుంది.

"కాశ్మీరు విషయంలో న్యాయం తప్పకుండా చేసి ఉండివచ్చు"

"అయితే కాశ్మీరు సమస్య సరళమైన సమస్య కాదు"అంటూ శ్రీ ధేబర్ కాశ్మీరు విషయంలో నెహ్రూవరకు జరిగిన చరిత్రను వివరించారు.

"కాశ్మీరుకు ఈనాడు ఒక్కమిత్రదేశం అయినా ఉన్నదా అంటే అది భారతదేశం అని చెప్పక తప్పదు. పాకిస్తాన్ కాశ్మీరుపై దురాక్రమణ చేసిన దేశం. అట్లాంటి కాశ్మీరుకు మిత్రదేశం కాకపోదు" అని కూడా శ్రీ ధేబర్ చెప్పారు.

స్వాతంత్ర్య సముపార్జనానంతరం దేశంలో వచ్చిన అభివృద్ధిని శ్రీ ధేబర్ సమీక్షించారు.

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ గురించి ప్రస్తావిస్తూ, "అది విజయనగరం రాజావారి పార్టీ" అని తరచుగా తన స్వరూపం మార్చుకుంటూ ఉన్న ఆ పార్టీవల్ల జరుగగలిగేది ఏమీ లేదని ఇక స్వతంత్రులు ఏమీ చేయలేనివారని శ్రీ ధేబర్ అన్నారు.

వరంగల్లుకు శ్రీ ధేబర్‌రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వరంగల్లు, ఫిబ్రవరి 7: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ ప్రత్యేక విమానంలో నేటి ఉదయం విశాఖపట్టణంనుంచి ఇక్కడికి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు కూడా వారితోపాటు ఇక్కడికి వచ్చారు.

మామునూరు విమానాశ్రయంవద్ద శ్రీ ధేబర్‌కు స్వాగతంఇచ్చిన వారిలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. నర్సింహారెడ్డి, నీటిపారుదల శాఖమంత్రి శ్రీ టి. వి. నరసింగరావు, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కళా వెంకటరావు, జిల్లా తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాల అధ్యక్షకార్యదర్శులు, వరంగల్లుజిల్లాలో పార్లమెంటు, శాసన సభా నియోజక వర్గాల నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులు ఉన్నారు.

నాజీకి అట్లాంటిక్ సైన్యాధిపత్యం

పారిస్, ఫిబ్రవరి 6: రెండో ప్రపంచయుద్ధ సమయంలో జనరల్ రోమెల్ కింద ఛీఫ్‌ఆఫ్ స్టాఫ్‌గా పని చేసిన జర్మన్ సైనికోద్యోగి జనరల్ హాన్స్ స్పెయిడెల్‌ను, మధ్య యూరప్ రంగానికి అట్లాంటిక్ పదాతి సైన్యాలకు అధిపతిగా నియమించారు. ఈ విషయం ఈ వారం అధికారరీత్యా ప్రకటించారు. వీరు ఏప్రిల్ నుంచి పదవి స్వీకరిస్తారట.

నక్కల కాలువ వంతెన

పెనుగొండ, ఫిబ్రవరి 7: పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ పంచాయతీ బోర్డు నిర్మించిన నక్కలకాలువ వంతెనకు రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 9 వ తేదీని ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహిస్తారు. విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, న్యాయ ధర్మాదాయ దేవాదాయశాఖల మంత్రి శ్రీ గ్రంథి వెంకటరెడ్డినాయుడుకూడా పాల్గొంటారు.

ప్రకటన

రాజమహేంద్రవరం (తూ. గో. జిల్లా) లో ఆంధ్రపత్రిక, సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ అవధానుల వెంకటేశ్వర్లుగారి స్థానే శ్రీ కొమ్మారెడ్డి నరసింహారావుగారు ది 1-2-57 నుండి మా న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

ఖమ్మంమెట్టు (ఆంధ్రప్రదేశ్) లో ఆంధ్ర పత్రిక, సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ వి. హనుమంతరావుగారి స్థానే శ్రీ కె. సి. హెచ్. వరనయ్యగారు ది 1-2-57 నుండి మా న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

* * *

కావలెను

ఈ క్రింది ఊర్లలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

1. మక్కూర్‌నగర్	ఆంధ్రప్రదేశ్
2. సిద్దిపేట	,,
3. మహబూబాబాద్	,,
4. నిడుమోలు	క్రిష్ణాజిల్లా.

మేనేజర్, ఆంధ్రపత్రిక.

పెంటపాడు పంచాయతీ. పశ్చిమగోదావరిజిల్లా ప్రకటన

1957-58 సంవత్సరపు, పెంటపాడు పంచాయతీ ఆదివారపు కూరగాయల సంత, ఆదివారపు పశువులసంత, రోజువారీ మార్కట్టు, బండ్లగేటు, కబేళాలలో రుసుము వసూలుచేసుకొనే హక్కును ది 15-2-57 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలనుంచి పెంటపాడు పంచాయతీ ఆఫీస

పేళాఖపట్టణం, రాజమండ్రి, విజవాడ, గుంటూరు, మద్రాసు, హైద్రాబాద్ పిలుపు ననుసరించి రాక!

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ. వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు.

* విశాఖపట్టణం *
ప్రతినెల 10 మ॥ 2 నుండి సా॥ 7-30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు ఫోన్: 682

* రాజమండ్రి *
ప్రతినెల 11వ తేదీ (ఉ॥ 7-30 నుండి సా॥ 5 వరకు) శాంతి నివాస్ ఫోన్: 22-A

* విజయవాడ-2 *
ప్రతినెల 12 తేదీ వెల్‌కంహోటల్: సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 286

* గుంటూరు *
ప్రతినెల 13 వ తేదీ, ఉదిసి శ్రీ కృష్ణ భవన్, పేటేట్ రోడ్డు ఫోన్: 181

* మదరాసు *
ప్రతి నెల 14, 15 అంబాసిడర్ హోటల్, 151 మౌంట్‌రోడ్. ఫోన్: 84291

* హైద్రాబాదు *
ప్రతి నెల 27 తేదీ, తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్. ఫోన్: 5591

సంప్రదింపు వేళలు: ఉ॥ 9 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు ఏలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"

వక్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్త దోషం, దీర్ఘవ్యాధులు, నూన్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది.

ఉచిత లిటరేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

కాళహస్తిలో విక్రయ సంఘం

అనంతశయనం ప్రారంభోత్సవం

కాళహస్తి, ఫిబ్రవరి 5: గ్రామంలో నూతనంగా నెలకొల్పిన విక్రయ సంఘానికి లోక్ సభ సభాపతి శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగారు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షతి వహించారు. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ డి. నారాయణయ్యనాయుడు విక్రయ సంఘాల నిబంధనలను వివరించారు.

నూతన సంస్థకు శ్రీ ప్రతాపరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

విజయవాడ సంస్కృత పాఠశాల వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 5. సంస్కృతి పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల గాంధీనగరం హిందూ ఉన్నత పాఠశాలలో జరిగింది.

సభకు శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షతి వహించారు. పాఠశాల విద్యార్థినుల ప్రార్థనగీత గానంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యదర్శి నివేదిక సమర్పించిం తరువాతి శ్రీ ములకుట్ల గోపాలకృష్ణయ్య సంస్కృతానికీ, భారతీయ కళలకు గల సంబంధాన్ని వివరించారు. శ్రీ కూచిభొట్ల చంద్రశేఖరశర్మ ఋతువుల వర్ణనలో సంస్కృతాంధ్ర కవులు చూపిన ప్రతిభను ఉగ్గడించారు. శ్రీయుతులు కొంకమల్లి నాగభూషణం, జొన్నలగడ్డ సత్యనారాయణ సంస్కృతభాష నేర్చుకోవలసిన ప్రాముఖ్యాన్ని తెల్పారు. శ్రీ చల్లా సత్యనారాయణ శాస్త్రికూడా ప్రసంగించారు.

సభాధ్యక్షుడు మాట్లాడుతూ విదేశాలలోని స్థాయికైనా స్వదేశంలో సంస్కృతం ప్రచారంలోకి రాకపోవటం శోచనీయమన్నారు.

శ్రీ భాగవతుల ముఖలింగస్వామి వందనసమర్పణం చేశారు.

లోక్‌సభకు 9 గురు, శాసనసభలకు 31 గురు పోటీలేకుండా ఎన్నిక

ఈ 40 స్థానాల్లో 32 కాంగ్రెస్ వశం

బొంబాయి, ఫిబ్రవరి 6: అభ్యర్థిసత్రాల ఉపసంహరణ మొన్నటితో పూర్తిఅయింది. ఇవాళఅర్థరాత్రివరకూ తెలియవచ్చిన సమాచారంప్రకారం లోక్‌సభ మొత్తం 500 స్థానాలకుగాను 9 గురూ, రాష్ట్ర శాసనసభలకు 31 గురు అభ్యర్థులూ పోటీలేకుండా ఎన్నికయినారు. వీటిలో శాసనసభల ఎనిమిది స్థానాలుతప్ప మిగిలినవన్నీ కాంగ్రెసుకే లభించినవి. అంటే ఇంతవరకూ లోక్‌సభకు 9 గురు కాంగ్రెసు అభ్యర్థులూ, రాష్ట్రశాసనసభలకు 23 మంది కాంగ్రెసు అభ్యర్థులూ పోటీలేకుండా ఎన్నికయినారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు నలుగురు కాంగ్రెసు అభ్యర్థులూ, రాష్ట్రశాసనసభకు నలుగురు కాంగ్రెసు అభ్యర్థులూ మొత్తం ఎనిమిదిమంది పోటీలేకుండా ఎన్నికయినారు.

లోక్‌సభకు పోటీలేకుండా ఎన్నికైన తొమ్మిదిమందీ కాంగ్రెసు పక్షానికి చెందినవారు. వివిధ రాష్ట్ర శాసనసభలకూ పోటీలేకుండా ఎన్నికయిన 31 మందిలోను 23 మంది కాంగ్రెసువారు, ఇద్దరు షెడ్యూల్డ్ తెగగల సభ్యులు, ఇద్దరు స్వతంత్రులున్నారు. నలుగురు ఇతరపక్షాలకు చెందినవారు. షెడ్యూల్డ్ తెగగల సభ్యులిద్దరూ అస్సాంలోని నాగాకొండల ప్రాంతానికి చెందినవారు. ఇక్కడ కాంగ్రెసుపక్షం అభ్యర్థులను నిలపలేదు. ఈ ప్రాంతం మూడు స్థానాలలోనూ తక్కిన ఒక స్థానానికి ఎవ్వరూ అభ్యర్థిపత్రం దాఖలు చేయలేదు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికయినారు.

కేసర్‌గోడ్ - కర్ణాటక ఐక్యసమితి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఉమేష్ రావు మంజేశ్వర్ నియోజకవర్గంనుంచి కేరళ రాష్ట్ర శాసనసభకు పోటీలేకుండా ఎన్నికయినారు. సీరం ద్విసభ్యనియోజకవర్గంలోని రిజర్వుడ్ స్థానానికి మైసూరు రాష్ట్ర శాసనసభకు పోటీలేకుండా శ్రీ. జి. సర్వేశ్ ఎన్నికయినారు.

ఇంతవరకూ వెలువడిన ప్రకారం లోక్‌సభకు పోటీలేకుండా ఎన్నికఅయిన అభ్యర్థుల రాష్ట్రాలవారీ వివరాలివి: (1) ఆంధ్రప్రదేశ్ - నలుగురు (2) మధ్యప్రదేశ్ - ఒకరు. (3) బీహారు - ఒకరు. మైసూరు - ఒకరు. (4) అస్సాం - ఇద్దరు.

రాష్ట్ర శాసనసభలకు పోటీలేకుండా ఎన్నికఅయినవారి వివరాలు: (1) బొంబాయి - ముగ్గురు, (2) ఆంధ్రప్రదేశ్ - నలుగురు. (3) మైసూరు - ఏడుగురు. (4) మధ్యప్రదేశ్ - ముగురు. (5) పంజాబు - ఒకరు. (6) ఒరిస్సా - ఒకరు. (7) రాజస్థాన్ - ఇద్దరు. (8) మదరాసు - ఇద్దరు. (9) కేరళ - ఒకరు. (10) ఉత్తరప్రదేశ్ - ఇద్దరు. (11) అస్సాం - ఐదుగురు.

ముగ్గురు మంత్రుల ఎన్నిక

పోటీలేకుండా రాష్ట్రశాసనసభలకు ఎన్నికయిన వారిలో ముగ్గురు మంత్రులున్నారు. వారి వివరాలు: (1) ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు (2) మైసూరు విద్యాశాఖమంత్రి శ్రీ కడిదల్ మంజప్ప (3) రాజస్థాన్ రెవెన్యూ మంత్రి శ్రీ దామోదరలాల్ వ్యాస్.

మహిళల ఎన్నిక

ఆంధ్ర, మధ్యప్రదేశ్, పంజాబు రాష్ట్రాల శాసనసభలలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క మహిళ పోటీలేకుండా ఎన్నికఅయినారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వికారాబాదు నియోజకవర్గం నుంచి లోక్‌సభకు శ్రీమతి సంగం లక్ష్మీబాయ్ పోటీలేకుండా ఎన్నికయినారు.

పోటీలేకుండా ఎన్నికఅయిన అభ్యర్థుల వివరాలు:— లోక్‌సభ: ఆంధ్రలో రాజమండ్రి నియోజకవర్గం నుంచి కర్నల్ డాక్టరు డి. సత్యనారాయణరాజు, చిత్తూరు ద్విసభ్య నియోజకవర్గంలోని రిజర్వుడ్ స్థానానికి శ్రీ గంగాధరశివ. వికారాబాదు నియోజకవర్గం నుంచి శ్రీమతి సంగం లక్ష్మీబాయ్. రాజంపేటనుండి శ్రీ టి. విశ్వనాథరెడ్డి.

మధ్యప్రదేశ్‌లో మాండ్లా ద్విసభ్య నియోజకవర్గంలోని గిరిజనుల స్థానానికి లోక్‌సభకు శ్రీ మంగ్రూబాబు ఎన్నికయినారు.

మైసూరులో లోక్‌సభకు పోటీలేకుండా శ్రీ సిద్దనంజప్ప ఎన్నికయినారు

అస్సాంలోని కాచార్ - లూసాయ్ ద్విసభ్య నియోజకవర్గంలోని రిజర్వుడ్ స్థానానికి (లోక్‌సభకు) శ్రీ నిబరామ్ లాస్కర్ పోటీలేకుండా ఎన్నికయినారు. బీహార్‌లోని దర్భాంగ ద్విసభ్య నియోజకవర్గం నుండి రిజర్వు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కౌమేశ్వర సాహు ఎన్నికయ్యారు.

రాష్ట్ర శాసనసభలకు పోటీలేకుండా ఎన్నికయినవారి వివరాలు: బొంబాయి రాష్ట్రంలో: శ్రీయుతులు విజార్ సింగ్ నిసార్థ, కళ్యాణ్‌జీ మెహతా, కాంతిలాల్ పి. షా గారలు.

ఆంధ్రప్రదేశ్‌లో: శ్రీమతి వై. సీతానమారి. శ్రీయుతులు కె. వి. నరసింగరావు, సుబ్బనాథరెడ్డి, మహేంద్రనాథ్ గారలు.

మైసూరులో: శ్రీయుతులు కడిదల్ మంజప్ప, అన్నారావు గానముభి, ఎమ్. విరూపాక్షప్ప, జె. మంజయ్య మెట్టి, కుంగుర్ రుద్రప్ప, ఎన్. మునుస్వామి నాయుడు, జె. సర్వేశ్ గారలు.

మధ్యప్రదేశ్‌లో: శ్రీ యుతులు మియారామ్, జయదేవ్ గదాధర్, శ్యామకుమారి దేవి గారలు.

పంజాబురాష్ట్ర శాసనసభకు శ్రీమతి సుమిత్రాదేవి పోటీలేకుండా ఎన్నికయినారు.

ఒరిస్సారాష్ట్ర శాసనసభకు పోటీలేకుండా పండితి నలకాంతదాస్ ఎన్నికయినారు.

రాజస్థాన్‌లో: శ్రీ యుతులు దామోదర్‌లాల్ వ్యాస్, హరికిషన్ గారలు రాష్ట్ర శాసనసభకు పోటీలేకుండా ఎన్నికయినారు.

మదరాసురాష్ట్ర శాసనసభకు శ్రీయుతులు ఎమ్. విలియమ్స్, ఎ. నాగమునిగారలు పోటీలేకుండా ఎన్నికయినారు.

కేరళరాష్ట్ర శాసనసభకు శ్రీ ఉమేశ్‌రావు పోటీలేకుండా ఎన్నికయినారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు విద్యాశాఖ ఉపమంత్రి డాక్టరు సీతారాం, శ్రీ యుతులు గయేంద్ర సింగ్ ఖుస్త్, మతీంద్ర ప్రతాప్ సింగ్ గారలు పోటీలేకుండా ఎన్నికయినారు. సీతారాం, శ్రీ సురత్‌చంద్ పోటీలేకుండా గెలుపొందారు.

అస్సాంలో మౌలానా మహమ్మద్ ఇద్రిసు, శ్రీ రాంప్రసాద్ చౌదరి, శ్రీ మహీధర్ పెసోలు కాంగ్రెసు అభ్యర్థులుగాను, శ్రీ సత్యుబోఅంగామి శ్రీ రామనాథ్ దాస్ షెడ్యూల్డ్ తెగగల అభ్యర్థులుగానూ పోటీలేకుండా నెగ్గారు.

వరంగల్లుకు గవర్నరు రాక

ఎన్నికల పరిస్థితిపై శ్రీ రాజలింగం వివరణ

(ఆంధ్రపత్రికి ప్రతినిధి)

వరంగల్లు, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ సి. ఎమ్. త్రివేది, శ్రీమతి కుసుంత్రివేది నేటి ఉదయం కాజులో హైదరాబాదునుంచిఇక్కడికివచ్చారు. ప్రయాణికుల బంగళావద్ద వారికి జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు స్వాగతం ఇచ్చారు. మొదటిపర్యాయం వరంగల్లుకు వచ్చిన గవర్నరు త్రివేదికి బంగళావద్ద చేరిన వందలాది ప్రజలు జయధ్వానాలు చేస్తూ ఘనమైన స్వాగతం ఇచ్చారు.

బంగళావద్ద స్థానిక అధికారులను, జిల్లాలోని పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను గవర్నరుకు పరిచయం చేయటంజరిగినది.

హైదరాబాదు ప్రభుత్వ మాజీ డెప్యూటిమంత్రి శ్రీ ఎమ్. ఎస్. రాజలింగంగారినిమాచి గవర్నరు ఎన్నికలలో పోటీ ఏవిధంగా ఉంటుందని ప్రశ్నించారు. పోటీ తీవ్రంగా ఉంటుందనీ కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులు ప్రధానంగా కాంగ్రెసులో పోటీ చేస్తున్నారని శ్రీ రాజలింగం అన్నారు. గవర్నరుకు స్వాగతం ఇచ్చినవారిలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారీ శ్రీ మధుసూదనరావు, శ్రీ షుకూర్ బేగ్ ఉన్నారు.

హైదరాబాదునుంచి గవర్నరు వెంట ఆయన మిలిటరీ కార్యదర్శి మేజర్ యువరాజ్ యశోధన్ సింగ్, ప్రత్యేక కార్యదర్శి కూడా వచ్చారు.

తెలంగాణాలో ధేబర్ పర్యటన

హైదరాబాదు, ఫిబ్రవరి 5: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీయుతులు ఎన్. ధేబర్ ఎన్నికల ప్రచారం కోసం ఈ నెల 7, 8 తేదీలలో వరంగల్లు, ఖమ్మమ్, నల్లగొండ జిల్లాలలో పర్యటిస్తారు.

కార్యక్రమ వివరాలు: శ్రీ ధేబర్ 7వ తేదీ ఉదయం వరంగల్లు చేరుతారు. ఆ రోజునే ఆయన వరంగల్లు పట్టణంలోను, వర్ధన్నపేట, తొర్రూరు, అభయపాలెం, ఖమ్మం మొదలయిన చోట్ల ఏర్పాటయ్యే సభలలో ప్రసంగిస్తారు. రాత్రి ఖమ్మంలో మకాంచేసి మరుసటిరోజు ఉదయం బయలుదేరి హుజూర్‌నగరం, నల్లగొండ, భోనగిరి సభలలో మాట్లాడి రాత్రి హైదరాబాదు చేరుతారు. 9వ తేదీ ఉదయం శ్రీ ధేబర్ హైదరాబాదు విడిచి వెళ్ళిపోతారు.

కౌలుదారీచట్టం వర్తింపు

దేవాలయ ధర్మకర్తల విజ్ఞప్తి

ఒంగోలు, ఫిబ్రవరి 4: ఒంగోలు మండలంలోని దేవాలయాల ధర్మకర్తలు దాదాపు 60 మంది నిన్న ఇక్కడ సమావేశమై, కౌలుదారీచట్టం దేవాలయాల భూములకు వర్తించకుండా చేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, తీర్మానించారు.

ఈ సమావేశంలో ఒంగోలు మండలం దేవాలయ ధర్మకర్తల సంఘం స్థాపన, కార్యనిర్వాహక వర్గ ఎన్నిక జరిగినవని కార్యదర్శి శ్రీ ఎమ్. రామకృష్ణ తెలియపరచుతున్నారు.

మే నెల 5వ తేదీని పొన్నూరులో దేవాలయ ధర్మకర్తల మహాసభ జరపడానికి కూడా తీర్మానించడమైనది.

శరణార్థుల చరాస్తి

ఢిల్లీచర్చలు సమాప్తి

కరాచి, ఫిబ్రవరి 5: ఉభయదేశాల శరణార్థులకు సంబంధించి మిగిలిపోయిన చరాస్తుల వివరాల జాబితాలను భారత పాకిస్తాన్ దేశాల ప్రతినిధులు పరస్పరం అందచేసికొన్నారు. దీనికి సంబంధించి 1950 నాటి ఒప్పందాన్ని ఆచరణలో పెట్టేసంఘం రెండు రోజులుగా జరిపిన సంప్రదింపులుపూర్తిఅయ్యాయి. ఈ సమావేశం అనంతరం ఈ జాబితాలు అందచేసికొన్నట్లు సంయుక్త ప్రకటన చేశారు. శరణార్థులకు చెందిన బ్యాంకు పద్దులు, న్యాయస్థానాలలోని ధరావతులు, మొదలైనవాటి వివరాల నన్నిటినీ ఈ జాబితాలో చేర్చినారు. వీరి సంప్రదింపులు సహృద్భావ వాతావరణంలో జరిగాయనికూడా తెలిపారు.

తిరిగి ఈ సంఘం మే 9, 10 లలో ఢిల్లీలో సమావేశమై, ఈ ఒప్పందం ప్రకారం జరిగిన కృషిని సమీక్షిస్తారు.

Chari.



ఓమ్

మహాయాగ ప్రకటన

శ్రీ ఏకాదశ అతిరుద్ర సర్వతోముఖ సహస్రచండి సంహితా స్వాహాకార, భాగవతస్వాహాకార శ్రీ రామ సప్తాహ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవ ఆహ్వానపత్రిక

వెయ్యినూటపదహారు బుత్విక్కులచే తూర్పు గోదావరిజిల్లా ద్రాక్షారామ గ్రామములో శ్రీ భీమేశ్వరస్వామివారి ఆలయములో శ్రీ సమర్ధ నారాయణ మహారాజ్, నారాయణాశ్రమము, హరిహర్ వారినే ది 17-2-57 తేదీ లగాయతు 28-2-57 తేదీవరకు పై మహాయాగము జరుపబడును. భక్తవరులెల్లరు విచ్చేసి యాగ సంపూర్తికి తోడ్పడగోరుచున్నాము. దీక్షాపరులు, సదాచార సంపన్నులు అగు బుత్విక్కులు స్మార్తమువచ్చినవారు 900 లున్నూ, చండీ స్వాహాకారమునకు 108 రున్నూ రామాయణ పారాయణలకు 108 మందిన్నీ వెరసి 1116 గురు కావలెను. తగు రీతిగా సత్కారములు దక్షిణలు యివ్వబడును. యీ యాగ కార్యక్రమములో పాల్గొనగోరు బుత్విక్కులు ముందుగా 14-2-57 నాటికి వారి అంగీకారము డా॥ జి. కేశవరావుగార్కి తెలుపకోరుచున్నాము. విరాళములు పంపగోరు భక్తులు పై యడ్రసుకు పంపగోరెదను.

సమర్ధ నారాయణమహారాజ్,
నారాయణాశ్రమము, హరిహర్ వారి భక్తకోటి.



పెప్స్ పేట్లెట్లు గొంతు, రొమ్ము దాహోపశమన, నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి పరాపరి మిమ్ము బాధించే భాగాలను చేరుతుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గును అణిచివేస్తాయి. గొంతుపుండు దాహము ఉపశమింపజేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసదారను పోగొట్టుతాయి. ఇన్‌ఫ్లుయేంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

మద్రాసు సోల్ ఏజంట్లు: దాదా & కో, 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.

2 వ వారం
విశాలాంధ్ర అంతటా విజయయాత్ర సాగిస్తున్న
సెల్వకోటి పిక్చర్సు వారి
స్వయంప్రభ
నిర్మాత... పి.వి. కోటేశ్వరరావు
దర్శకుడు... శేషనాథ్రిరావు
9-2-57 నుండి: మణి టాకీస్-నెల్లూరు; సత్యనారాయణ టాకీస్-చీరాల.

5 వ వారం

మారుతి	—	విజయవాడ
లక్ష్మి	—	గుంటూరు
ప్రభాత్	—	విశాఖపట్నం
మినర్వా	—	విజయనగరం
మినర్వా	—	కాకినాడ
గోపాలకృష్ణ	—	ఏలూరు
సత్యనారాయణ	—	తెనాలి
వెలెకం	—	భీమవరం
కృష్ణకిషోర్	—	మచిలీపట్నం
కమలేశ్వర	—	అమలాపురం
మోహన్	—	చీరాల
రామకృష్ణ	—	అనకాపల్లి
అంజనేయ	—	శ్రీకాకుళం
నవరత్న	—	పార్వతీపురం
ప్రభాత్	—	కాకినాడ
రాయల్	—	తణుకు
రత్నం	—	పాలకొల్లు
జయలక్ష్మి	—	ఒంగోలు
జయ	—	రాజమండ్రి
గౌరీశంకర్	—	గుడివాడ
విక్టరి	—	కర్నూలు
ముబారక్	—	బళ్ళారి
రఘువీర్	—	అనంతపూరు
మహావీర్	—	తిరుపతి
దీపక్ మహల్	—	హైద్రాబాద్
పారమౌంట్	—	సికింద్రాబాద్
రాజరాజేశ్వరి	—	వరంగల్
లక్ష్మి	—	చిత్తూరు
వెంకటేశ్వర	—	నెల్లూరు

డైరక్షన్: ఆదుర్తి సుబ్బారావు
నవయుగ రిలీజ్

అన్నపూర్ణా వారి...
తోడికోడళ్ళు

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.